మహానది

MAHANADI TELUGU DAILY

Website: www.mahanadi.net

PRGI No. TEL TEL: 2012/48343

రంగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 213 | | ఎడిటర్ : మామిడి సోమయ్య | ఆదివారం | నవంబర్ | 22 | 2026 పేజీలు : 8 వెల : రూ. .00


తాజ్ సందర్శించవచ్చు.. పాక్ మంత్రికి అనుమతి



న్యూఢిల్లీ,నవంబర్,21 : ఆగ్రాలోని తాజ్ మహల్‌ను సందర్శిం చేందుకు పాకిస్తాన్ వాతావరణ శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే, ఢిల్లీలోని నిజాముద్దీన్ దర్గాను సందర్శిం చేందుకు మాత్రం అనుమతి నిరాకరిం చింది. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) నాగరికతల సంభాషణల వేదిక సదస్సులో పాల్గొనేందుకు మాలిక్ భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. తాజ్ మహల్‌తో పాటు నిజాముద్దీన్ దర్గాను సందర్శించేందుకు అంతకుముందు ఆయన అనుమతి కోరగా ప్రభుత్వం నిరాకరించింది. ప్రస్తుతం తాజ్‌ను సందర్శించేందుకు మాత్రమే ఆయనకు అనుమతి ఇచ్చింది. అలాగే హుమాయున్ సమాధి, ఢిల్లీ హాత్ సహా ఢిల్లీలోని వివిధ చారిత్రక ప్రాంతాల సందర్శనకూ ఆయనకు క్లియరెన్స్ లభించింది. దీంతో మాలిక్ నేతృత్వం లోని బృందం ఆ ప్రాంతాలను సందర్శించనుంది. గతంలో సింధూ జలాల ఒప్పందంపై కామెంట్లు చేసిన తర్వాత ఎస్‌సీఓ నాగరికతల సంభాషణల సదస్సులో పాల్గొనేందుకు మాలిక్.. భారత్ వచ్చారు.

మళ్లీ కరోనా కలకలం..?

18 దేశాల్లో వైరస్ వ్యాప్తి..!



న్యూఢిల్లీ,నవంబర్,21 : దేశంలో మరోసారి కరోనా కలకలం రేపుతోంది. నవంబర్ 8 నాటికి 18 దేశాల్లో కొత్త వేరియంట్ వ్యాప్తి ఉన్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. జేఎన్ 1 ఫ్యామిలీకి చెందిన పీజే 2.1 అనే కొత్త వేరియంట్‌ను డబ్ల్యూహెచ్ఓ పర్యవేక్షణలో ఉన్న వేరియంట్‌లలో చేర్చిం ది. కెనడా, అమెరికా లాంటి దేశాల్లో ఈ కేసులు ఎక్కు వగా నమోదవుతున్నట్టు స్పష్టం చేసింది. అయితే గతం లో వచ్చిన డేంజర్ వేరియంట్ల మాదిరిగా కాకుండా ఈవేరియంట్ ముప్పు తక్కువగానే ఉండ వచ్చని పేర్కొంది. కొత్త వేరియంట్‌కు సంబం ధించిన తొలికేసు 2026 మే 2న కెనడాలోని ఒంటారియోలో నమోదైనట్టు తెలిపింది. ఇది క్రమంగా దేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించిం దని, జూన్ 30న న్యూయార్క్‌లో నూఈ వేరియంట్ ను గుర్తించినట్టు తెలిపింది. ప్రస్తుతం ఈ వేరియంట్ కెనడా, అమెరికాతో పాటు స్పెయిన్, ఫ్రాన్స్,ఇ జ్రాయెల్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలో విస్తరిస్తున్నట్టు తెలుస్తోంది.

మోదీ, షా, ఒవైసీది

ఒకటే జట్టు..

అసదుద్దీన్‌పై తొలిసారి రేవంత్ ఫైర్

- మోదీ, షా, ఒవైసీ కలిసి మత రాజకీయాలు చేస్తున్నారన్న ముఖ్యమంత్రి
- దమ్ముంటే హైదరాబాద్ నుంచి పోటీ చేసి గెలవాలని అమిత్ షాకు సవాల్
- తెలంగాణలో బీజేపీకి బలం లేదన్న రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్‌కు బీఆర్ఎస్సే అసలు ప్రత్యర్థని స్పష్టీకరణ
- లోక్‌సభ స్థానాల పెంపుతో దక్షిణాది ప్రాధాన్యం తగ్గుతుందని ఆందోళన



హైదరాబాద్,నవంబర్,21:
ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి గా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై నేరుగా విమర్శలు గుప్పిం చారు. ప్రధానినరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోపాటు ఒవైసీ కూడా మత రాజకీయాలు చేస్తూ పరస్పరం రాజకీయ లబ్ధి పొందుతున్నారని సంచల న ఆరోపణలు చేశారు. ఈ ముగ్గురి రాజకీయ వైరుధ్యం కేవలంప్రజలను మభ్యపెట్టడానికేనని పేర్కొన్నారు. మోదీ,అమిత్ షా ఒకవైపు హిందువులను, మరోవైపు అసదుద్దీన్ ఒవైసీ ముస్లింలను ఏకంచేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ మతపరమైన చీలిక ద్వారా మూడు పార్టీలూ ప్రయోజనం పొందుతున్నాయని రేవంత్ విశ్లే షించారు. 70ఏళ్లుగా కాంగ్రెస్ మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలు చేసిందన్న బీజేపీ ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. తమపార్టీ మతం, కులంతో సంబంధం లేకుండా సమా జంలోనిఅన్ని వర్గాలను కలుపుకొనిముం దుకు వెళ్తుందని స్పష్టంచేశారు. ఈ క్రమంలో ఉత్తరప్రదే శ్ నేత ఆజం ఖాన్ చేసిన 'హైదరాబాదీ బిర్యానీ' వ్యాఖ్యల ను గుర్తుచేస్తూ ఒవైసీ రాజకీయాలు ఒక ప్రాంతానికే పరిమితమని పరోక్షంగా ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీకి ఏమాత్రం బలం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ మాత్రమే ప్రధాన ప్రత్యర్థి అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోయిన విషయాన్ని గుర్తుచేశారు. "నిజంగాధైర్యం ఉంటే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ లోక్‌సభస్థానం నుంచి పోటీ చేసి అసదుద్దీ న్‌ఒవైసీని ఓడించాలి" అని సవాల్ విసిరారు.
ఈ సంద ర్భంగా బీఆర్ఎస్‌పైనా రేవంత్ తన విమర్శల దాడిని కొనసాగించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను 'రావ ణాసురుడు'గా, కేటీఆర్‌ను 'మేనేజ్‌మెంట్ కోటా' నేతగా అభివర్ణించారు. అదే సమయంలో, లోక్‌సభ నియోజక వర్గాల సంఖ్యను పెంచే ప్రతిపాదనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల కేంద్ర ప్రభుత్వ ఏర్పా టులో దక్షిణాది రాష్ట్రాల ప్రాబల్యం తగ్గిపోతుందని హె చ్చరించారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

ఇంకా తేలని

ఎస్పీ-కాంగ్రెస్ సీట్ల షేరింగ్..!



పాట్నా,నవంబర్,21: ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ముందు సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ), కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తు అం శం కీలకంగా మారింది. యూపీ లోని 403 స్థానాల్లో కాంగ్రెస్ 180కి పైగా సీట్లను కోరుతోంది. ఇదే సమయంలో ఎస్పీ24 సీట్లను ఆఫర్ చేస్తోంది. దీంతో పొత్తు చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. ఇదిలా ఉంటే, పొత్తులపై శనివారం ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. కాంగ్రెస్‌తో చర్చలు కొనసాగుతున్నాయని, సీట్ల పంపకంతో గెలుపు అవకాశాలకే ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. గతంలో కూడా ఆయన కాంగ్రెస్ ఖచ్చితంగా గెలుస్తుందనే అంచనాలు ఉంటేనే సీట్లు ఇస్తామనే విషయాన్ని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏ పార్టీకి ఎన్ని సీట్లు అనే విషయంపై ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. లక్నోలో నిర్వహించిన విలేకరులు సమావేశంలో అఖిలేష్ యాదవ్ మాట్లాడు తూ.. సీట్ల పంపకానికి విజయమే ప్రాతిపదిక అవుతుందని స్పష్టం చేశారు.

1962 చైనా యుద్ధ అవమానానికి

క్షమాపణ చెప్పాలి..

భారత్‌ను ఎందుకు పేద దేశంగా ఉంచారో చెప్పాలి

కాంగ్రెస్‌కు కేంద్ర మంత్రి

4 సూటి ప్రశ్నలు..

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం
కాంగ్రెస్ పార్టీని నాలుగు
ప్రశ్నలు అడిగిన కేంద్ర మంత్రి రిజిజు





న్యూఢిల్లీ,నవంబర్,21:
కాంగ్రెస్ పార్టీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 1962 నాటి యుద్ధ అవమానా నికి కాంగ్రెస్ క్షమాపణ చెబుతుందా? అని ప్రశ్నిస్తూ శనివారం ఆయన నాలుగు సూటి ప్రశ్నలను సంధిం చారు. చైనాలో జరిగిన ఏపెక్ సదస్సు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీపై ప్రధాని మోదీని ఉ ద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై రిజిజు మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా స్పందించిన రిజిజు.. 1962 భారత్-చైనా యుద్ధంలో తమ గ్రామాన్ని చైనా ఆక్రమి ంచిందనిగుర్తుచే శారు. ఆచారిత్రక అవమానానికి కాంగ్రె స్ ఎప్పుడు క్షమాపణ చెబుతుం దని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో భారత్‌ను ఎందుకు పేద దేశంగా ఉంచారోసమాధానం చెప్పాలన్నారు. మన దేశాన్ని 'పా ములు ఆడించేవారి దేశం'గా ఎందుకు ప్రచారం చేశారో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత ఆర్థిక వ్యవస్థను 'హిందూ రేట్ ఆఫ్ గ్రోత్' అంటూ ఎందుకు అవమానించారో కాంగ్రెస్ చెప్పాలని ప్రశ్నించారు. అం తకుముందు రాహుల్‌గాంధీ స్పందిస్తూ, కాంగ్రెస్ అధికా రంలోఉండిఉంటే ఆఅగ్రరాజ్యాల అధినేతల టేబుల్ వద్ద భారత ప్రధాని కూర్చుని ఉండేవారని వ్యాఖ్యానించారు. రాజీపడిన ప్రధానిఎప్పటికీ అక్కడ కూర్చోలేరంటూ విమ ర్శించారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రిజిజు, రాహుల్ దేశంలో ఉన్నా, విదేశాలకు వెళ్లినా భారత్‌కు వ్యతిరేకంగామాట్లాడటం మానుకోవాలని హితవు పలికా రు. విదేశీ భారత వ్యతిరేక శక్తులతో ఆయన చేతులు కలిపారని,భారత ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

అమ్మను మించిన ప్రేమ లేదు..

కన్నీటితో తల్లి పాడె మోసిన సీఎం యోగి ఆదిత్యనాథ్





లక్నో,నవంబర్,21:
ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నా థ్‌తనతల్లి సావిత్రీ దేవి అంత్యక్రియ ల్లో పా ల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ఉత్తరాఖం డ్‌లోని పౌరీ గఢ్వా ల్ జిల్లా పంచూర్ గ్రామం లోని తమ పూర్వీకుల నివాసంలో శనివారం ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు. అమ్మ ప్రేమతో సమానమైనది ఈ సృష్టిలో ఏదీ లేదంటూ భావోద్వే గానికి లోనయ్యారు. తల్లి భౌతికకాయానికి పుష్పాం జలి ఘటించిన సీఎం యోగి, స్వయంగా పాడే మోశారు. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా యోగి ఆదిత్యనాథ్ స్పందిస్తూ.. తల్లిని మించిన నీడ, ఆశ్ర యం, రక్షణ, ప్రేమ మరేదీ లేదని పేర్కొన్నారు. 91 ఏళ్ల సావిత్రీ దేవి శుక్రవారం ఉదయం 11 గంటల సమయ ంలో స్వగ్రామంలో కన్నుమూశారు. ఆ సమ యంలో లక్నోలో అధికారిక కార్యక్రమంలో ఉన్న సీఎం యోగి, విషాదాన్ని దిగమింగుకుని షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను పూర్తి చేసుకున్నారు.

చిల్లర రాజకీయాలు మానుకోండి

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఎంపీ అరవింద్ హితవు



నిజామాబాద్ జిల్లా , నవంబరు 21:
కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ నిజామాబాద్ ఎంపీ అరవిందీ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. నిజామా బాద్‌లోని బీజేపీ కార్యాల యంలో ఎంపీ అరవింద్ మీడియాతో మాట్లాడారు. ఈ జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు చూడాలని సూచిం చారు. శ్రీకాంత్, ఆచారి లాంటి కుటుంబ సభ్యులతో కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజ కీయాలు చేయడం దిగజారుడుత నమని విమర్శించారు. తెలంగాణ ఉ ద్యమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఎప్పుడు పాల్గొనలేదని..తెలంగాణ కోసం కొట్లా డలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ బలమైన మిత్రుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిని గెలిపిం చడానికి శ్రీకాంత్ చారి తల్లికి గతంలో హుజూరా బాద్‌నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఇచ్చారని ఆరోపి ంచారు. తెలంగాణ కోసం కేసీఆర్ బిడ్డ కవిత ఏం త్యాగం చేశారని.. ఎంపీగా ఓడిపోతే మళ్లీ ఎమ్మెల్సీగా ఎలా చేశారని ఎంపీ అరవింద్ ప్రశ్నించారు.

మణిపూర్‌లో కల్తీ మద్యం కలకలం..

12 మంది మృతి, 180 మందికి అస్వస్థత



ఇంఫాల్, నవంబర్ 21:
మణిపూర్‌లో కల్తీ మద్యం తాగి 12 మంది మృతిచెందిన ఘటన తీవ్ర కల కలం రేపుతోంది. బుధవారం, శుక్రవా రంమధ్య కల్తీ మద్యం తాగి 12 మం ది ప్రాణాలు కోల్పోగా.. 180 మం దికిపైగాఅస్వస్థతకు గురయ్యారు. మ ద్యంతాగిన వారంతా వాంతులు, కడుపునొప్పి, తలనొ ప్పి, కళ్లు తిరగడం, చూపు మసకబారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలతో ఆస్పత్రు ల్లో చేరారు. చందేల్ జిల్లా చక్పికరాంగ్ సబ్ డివిజన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ఈ ఘటన చోటుచేసు కుంది. ఈ ఘటనపై మణిపూర్ ముఖ్యమంత్రి ఖేమ్ చంద్ సింగ్ స్పందించారు. శుక్రవారం సాయంత్రం ఆస్పత్రులకు వెళ్లి బాధితు లను పరామర్శించారు. ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని షిజా హాస్పిటల్స్ అండ్ రీసె ర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఇంఫాల్ ఈస్ట్ జిల్లా లోని బబీనా ఆస్పత్రులను ఆ యనస ందర్శించారు.ఘటనపై సమగ్ర విచా రణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుం టామనిహామీ ఇచ్చారు. మరోవైపు, ఈ ఘటనకు సం బం ధించిన వివరాలను ముఖ్యమంత్రి సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. షిజా ఆస్పత్రిలో 140 మంది కిపైగా, బబీనా ఆస్పత్రిలో 41 మందికిపైగా చికిత్స పొందుతున్నారని ఆయన తెలిపారు.

ఒక్క కొత్త పింఛను మంజూరు చేసినట్లు తేలితే రాజీనామా చేస్తా

కొత్త పింఛన్లపై సీఎం రేవంత్‌కు కౌశిక్ రెడ్డి రాజీనామా సవాల్



హైదరాబాద్,నవంబర్,21:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ హుజు రాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చే శారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఒక్క కొత్త పింఛను కూడా మంజూరు చేయలేదని, పైగాఅర్హులైన పేదల పింఛన్లను తొలగించిందని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో పింఛన్ల అంశంపై సీఎంకు ఆయన నేరుగా రాజీనామా సవాల్ విసిరారు. హైదరా బాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... "ఒక్క కొత్త పింఛను ఇచ్చినా నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. లేకుంటే సీఎం పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా" అంటూ ఆయన సవాల్ చేశారు. తన ని యోజకవర్గంలో లబ్ధిదారుల సంఖ్య పెరిగినట్లు అధికార పక్షం నిరూపిస్తే తాను క్షమాపణ చెప్పి పదవి నుంచి తప్పుకుంటానని, అలా నిరూపించలేకపోతే సీఎం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. గతంలో వృద్ధులకు ఉన్న రూ. 200 పింఛన్‌ను కేసీఆర్ రూ. 2 వేలకు, దివ్యాంగుల పింఛన్ ను రూ. 4 వేలకు పెంచి పేదలకు అండగా నిలిచారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో ప్రతి నెలా 45 లక్షల మందికి పింఛన్లు అందేవని పేర్కొన్నారు.

పంచ ప్యారేల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నగర కీర్తన్

- గురు నానక్ దేవ్ జీ 557వ జయంతి వేడుకలు.. వేలాదిగా తరలివచ్చిన సిక్కు భక్తులు



హైదరాబాద్, మహానది న్యూస్, నవంబర్ 21:సిక్కుల ఆరాధ్య దైవం శ్రీ గురు నానక్ దేవ్ జీ మహారాజ్ 557వ జయంతి వేడుకలను పురస్కరించుకుని నగరంలో భారీ 'నగర కీర్తన్' (శోభాయాత్ర) అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. సికింద్రాబాద్ గురుద్వారా సాహిబ్ నిర్వహణ కమిటీ చైర్మన్ సర్దార్ కుల్దీప్ సింగ్ సలూజా ఆధ్వర్యంలో, పంచ ప్యారేల (పంచ సాహిబ్‌ల) మార్గదర్శకత్వంలో, పవిత్ర గురు గ్రంథ్ సాహిబ్ సాన్నిధ్యంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.

సాగిన శోభాయాత్ర మార్గం:

అష్టల్‌గంజ్‌లోని అశోక్ బజార్ శ్రీ గురు సింగ్ సభ నుంచి ప్రారంభమైన ఈ నగర కీర్తన్ సిద్ధి అంబర్ బజార్, ఎం.జే. మార్కెట్, జాంబాగ్, పుత్లిబౌలి, గౌలిగూడలోని సెంట్రల్ గురుద్వారా సాహిబ్ మీదుగా సాగి తిరిగి ప్రారంభ స్థలానికి చేరుకోవడంతో ముగిసింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది సిక్కు భక్తులు ఈ యాత్రలో పాల్గొని భక్తిగీతాలు ఆలపించారు. మార్గమధ్యంలో పలువురు దాతలు భక్తులకు ఘన స్వాగతం పలుకుతూ మంచినీరు, మిఠాయిలు పంపిణీ చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా యుద్ధ కళలు:


యాత్రలో భాగంగా నాందేడ్‌కు చెందిన జాతా తేరా జాతా, మహిళా సత్సంగ్ మరాఠా జాతా, అమృత్‌సర్‌కు చెందిన జై తేగన్ గట్కా అఖారా, దష్మేష్ కల్గిధర్ జాతా బృందాలు ప్రదర్శించిన సాంప్రదాయ సిక్కు యుద్ధ కళలు (గట్కా) అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. సిక్కు మహిళలు గురుబాణి ఆధారంగా సత్సంగ్‌లు నిర్వహించగా, భక్తుల శబ్ద కీర్తనలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.కార్యక్రమం ముగిసిన అనంతరం గురుద్వారా నిర్వహణ కమిటీ, సాధ్ సంగత్ సహకారంతో భక్తులందరికీ 'గురు కా లంగర్' (అన్నదానం) ఏర్పాటు చేశారు. వేడుక విజయవంతానికి సహకరించిన



ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు సింగ్ సభ అశోక్ బజార్ గురుద్వారా ప్రబంధక్ కమిటీ చైర్మన్ సర్దార్ గుర్చరణ్ సింగ్ బగ్గా, ప్రధాన కార్యదర్శి సర్దార్ రణబీర్ సింగ్ గాంధీ, ప్రతినిధులు సర్దార్ జోగేంద్ర సింగ్ ముఖ్రాల్, తరందీప్ సింగ్ భాటియా, జస్పాల్ సింగ్ తోటేజా, గురుదీప్ సింగ్ చావ్డా, అశోక్ కుమార్ అరోరా, ఇందర్‌జిత్ సింగ్ నారంగ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి

- చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే, పాల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు ఠాకూర్ బాలాజీ సింగ్



కల్వకుర్తి, మహానది న్యూస్, నవంబర్ 21: గట్టు ఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పవన్ వాల్మీకి అన్న కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు ఠాకూర్ బాలాజీ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో బొమ్మరాజుపల్లి గ్రామ ఉపసర్పంచ్ బోయ తిరుపతి, బోయ వెంకటేష్, బోయ జంగయ్య, శివ యాదవ్, మల్లీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'ఐజా' స్కూల్ 36వ వార్షికోత్సవ వేడుకలు



మలక్‌పేట్, మహానది న్యూస్, నవంబర్ 21:హైదరాబాద్‌లోని న్యూ మలక్‌పేట్‌లో గల ఐజా పాఠశాల 36వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. అన్వరుల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ నవాబ్ మహబూబ్ ఆలం ఖాన్, జాయింట్ సెక్రటరీ నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) సయ్యద్ నయీముద్దీన్ జావేద్, తెలంగాణ క్రీడల అసోసియేషన్ వ్యవస్థాపకులు వై. రామారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడలు, ఇతర రంగాల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో, కష్టపడి చదువుకుని తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల వార్షికోత్సవ జ్ఞాపికలు విద్యార్థుల మదిలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రచురణకు సంబంధించిన సూచనలు:పాఠశాల పేరు ఆంగ్లంలో మాత్రమే ఓకే అయితే తెలుగులో 'ఐజా' అని రాయడం ఉత్తమం. ఒకవేళ వేరే విధంగా ఉంటే ఆ పేరును మార్చుకోగలరు.పత్రికలకు పంపేటప్పుడు ఈ వార్తతో పాటు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఫోటో లేదా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఫోటోను జతచేసి పంపితే వార్తకు మరింత ప్రాధాన్యత లభిస్తుంది.

చాదర్‌ఘాట్ విక్టోరియా మైదానంలో ఘనంగా ప్రారంభమైన దసరా-దీపావళి సమ్మేళన క్రికెట్ పోటీలు

- సంఘాల అభివృద్ధికి యువత వెన్నుముక లాంటివారు

మాజీ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం - నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 10 జట్ల ప్రాతినిధ్యం





హైదరాబాద్, మహానది న్యూస్, నవంబర్ 21: సంఘాల అభివృద్ధికి యువత వెన్నుముక లాంటివారని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం అన్నారు. జంట నగరాల కురుమ సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన 47వ దసరా-దీపావళి సమ్మేళనంలో భాగంగా, శనివారం చాదర్‌ఘాట్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో మొదటి రోజు క్రికెట్ క్రీడా పోటీలను ఆయన టాస్ వేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎగ్గె మల్లేశం మాట్లాడుతూ.. కురుమ యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహించే ఉద్దేశంతో ఏటా వివిధ విభాగాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29వ తేదీ (ఆదివారం) కోకాపేట్‌లోని దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనంలో 47వ దసరా-దీపావళి సమ్మేళన ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని, ఆ వేదికపై క్రీడా విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వివరించారు. నేటి యువత అన్ని రంగాల్లో రాణించి, తమకు అండగా నిలిచిన కురుమ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు.నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన 10 క్రికెట్ జట్లు ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాయి. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు డాక్టర్ ప్రేమ్ రాజ్, కట్ట మల్లేశం, కొలుపుల నరసింహ, చీర శ్రీకాంత్, తూముకుంట అరుణ్ కుమార్, తమ్మికొండ బాలమణి, చిందం మధు, జి.ఎస్. శివకుమార్, మిరియాల విజయ, శ్యామల, కుమారస్వామి, రాష్ట్ర సంఘం నాయకులు చిట్టెం శైలేందర్, డాక్టర్ అశోక్ కుమార్, కె. బుచ్చయ్య, బి. ఉమేష్, అశోక్, కరాటే శ్రీనివాస్, బి. ఈశ్వర్, కాలే అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంపై ప్రశ్నల వర్షం కురిపించిన 'తెల్లకోటు తెల్లబోయింది'

- రవీంద్రభారతిలో అలరించిన జయా ఆర్ట్స్ నాటక ప్రదర్శన





హైదరాబాద్, మహానది న్యూస్, నవంబర్ 21:సమకాలీన వైద్య రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, నైతిక విలువలు, సేవాభావం వంటి అంశాలను హృద్యంగా ఆవిష్కరిస్తూ ప్రదర్శించిన 'తెల్లకోటు తెల్లబోయింది' నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. రసరంజని ఆధ్వర్యంలో, జయా ఆర్ట్స్, హైదరాబాద్ సమర్పణలో రవీంద్రభారతి వేదికగా ఈ నాటక ప్రదర్శన జరిగింది.ప్రముఖ రచయిత పి.టి. మాధవ్ కలం నుండి జాలువారిన ఈ నాటకానికి డా. శ్రీజ సాదినేని దర్శకత్వం వహించారు. వైద్య వృత్తిలోని ఒడిదుడుకులు, సామాజిక బాధ్యతను కళ్లకు కట్టినట్లు చూపిస్తూ సాగిన ఈ ప్రదర్శన ఆద్యంతం ప్రేక్షకులను కట్టిపడేసింది. ముఖ్యంగా పాత్రధారుల సహజసిద్ధమైన నటన, హృదయాన్ని తాకే సంభాషణలు, భావోద్వేగభరితమైన సన్నివేశాలు సభికులను కదిలించాయి. నాటకంలోని ముగింపు ఘట్టం ప్రేక్షకులను తీవ్రంగా ఆలోచింపజేయడమే కాకుండా, పలువురి ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా దర్శకురాలు డా. శ్రీజ సాదినేని మాట్లాడుతూ.. తన దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 47వ నాటకమిదని, దీనిని 'అభయ'కు నివాళిగా ప్రదర్శించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రదర్శన అనంతరం పలువురు ప్రముఖులు వేదికపైకి వచ్చి రచయిత పి.టి. మాధవ్, దర్శకురాలు డా. శ్రీజ సాదినేని, నటీనటులు మరియు జయా ఆర్ట్స్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సమాజానికి అత్యంత అవసరమైన అంశాన్ని నాటక రూపంలో చక్కగా ఆవిష్కరించారని కొనియాడారు. సామాజిక బాధ్యతను గుర్తుచేస్తూనే వినోదాన్ని పంచే ఇటువంటి మరిన్ని నాటకాలను జయా ఆర్ట్స్ భవిష్యత్తులోనూ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే కసిరెడ్డి రూ.20 వేల ఆర్థిక సాయం

- కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే



ఆమనగల్లు, మహానది న్యూస్, నవంబర్ 21: అనారోగ్యంతో మృతి చెందిన ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ గార్డు ఆనంద్ కుటుంబానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అండగా నిలిచారు. కాంట్రాక్టర్ మల్లారెడ్డి సహకారంతో రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన ఆనంద్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆనంద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. భగవంతుడు బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, మృతుడి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.అనంతరం కాంట్రాక్టర్ మల్లారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులు శేఖర్, మహేష్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా, మాజీ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శీను నాయక్, మండల ఉపాధ్యక్షుడు సురేష్ నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారుల ఆచూకీ త్వరగా గుర్తించాలి

- నాగోల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి విజ్ఞప్తి.. బాధిత కుటుంబానికి భరోసా



ఎల్బీనగర్, మహానది న్యూస్, నవంబర్ 21: ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకుండా తప్పిపోయిన ఇద్దరు చిన్నారుల కుటుంబాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. చిన్నారుల ఆచూకీని వీలైనంత త్వరగా గుర్తించి క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.నాగోల్ డివిజన్ పరిధిలోని సాయిరాంనగర్ కాలనీకి చెందిన రవి, శిరీష దంపతుల కుమారులు వరుణ్‌తేజ్ (8), మహేష్ (6) గత అక్టోబర్ 31వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు స్థానిక నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చిన్నారుల నివాసానికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించారు. వారికి ధైర్యం చెబుతూ, చిన్నారులు క్షేమంగా తిరిగి వస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అనంతరం నాగోల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీతో మాట్లాడిన ఎమ్మెల్యే, తప్పిపోయిన చిన్నారుల ఆచూకీని త్వరితగతిన గుర్తించేందుకు అన్ని విధాలా చర్యలు చేపట్టాలని సూచించారు. చిన్నారుల కోసం ఎదురుచూస్తూ తీవ్ర ఆందోళనలో ఉన్న తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకుని, వారికి త్వరగా ఊరట కలిగించేలా పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పి.ఎం.ఆర్. రాజు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వీహెచ్ పీ సభ్యత్వ నమోదు



హైదరాబాద్, మహానది న్యూస్, నవంబర్ 21:హిందూ బంధువులందరూ కుల,మత, వర్గ, వర్ణ, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ విశ్వహిందూ పరిషత్(వీహెచ్ పీ) సంస్థలో చేరాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి విజ్ఞప్తి చేశారు. ప్రతి మూడేళ్లకోసారి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో (హిత చింతక్) సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే అయోధ్యలో భవ్యమైన రామ మందిరం ప్రారంభం తర్వాత ఈసారి ప్రతిష్టాత్మకంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు శనివారం ఆయన ఓ పత్రిక ప్రకటనలోపేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ కేవలం ధార్మిక కార్యక్రమాలే కాకుండా సేవా కార్యక్రమాలు, వైద్య , రక్తదాన, యువతలో నైపుణ్య శిక్షణ శిబిరాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. తద్వారా ఈ దేశ పౌరులందరిలో జాతీయ భావం, ధర్మ చింతన నింపుతుందని వివరించారు. నవంబర్ 22 నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని బాలస్వామి పేర్కొన్నారు. 20 రూపాయల నగదు చెల్లించి విశ్వహిందూ పరిషత్ సభ్యత్వం స్వీకరించాలని హిందూ బంధువులందరికీ పిలుపునిచ్చారు. బజరంగ్ దళ్, దుర్గా వాహిని, గోరక్ష , ధర్మాచార్య, సామాజిక సమరసత వంటి పలు కార్య విభాగాల చేత సమాజంలో హిందూ ఐక్యతకు విశ్వహిందూ పరిషత్ కృషి చేస్తుందని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా హిందువులందరినీ ఏకం చేసే కార్యకలాపాలు చేపడుతుందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా ప్రపంచవ్యాప్తంగా చేపడుతున్నామని బాలస్వామి తెలియజేశారు.

అనాథ బాలికలకు విద్యా సామగ్రి పంపిణీ

లాలాపేట, మహానది న్యూస్, నవంబర్ 21:



నెహ్రూ జయంతి ఉత్సవాల సందర్భంగా సత్తార్ జీ ఫౌండేషన్, కేర్ అండ్ కన్సర్న్ సేవా సంస్థల ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లాలాపేటలోని బ్లూ ఫౌండేషన్‌లో 60 మంది అనాథ బాలికలకు నోట్‌బుక్స్, పెన్నులు, చాక్లెట్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, చైర్మన్ షేక్ సత్తార్ సాహెబ్, ఆయన సతీమణి షేక్ రుఖ్య బేగం సుల్తానా, మహమ్మద్ రహీమ్ పాషా, రంజాన్ మహమ్మద్, బ్లూ ఫౌండేషన్ ఇన్‌ఛార్జి వసంత తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వీరాచల రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు నడపాలి

- ఉప్పల్, జనగాం డిపో మేనేజర్లకు గట్టు శ్రీనివాసాచార్యులు వినతి



హైదరాబాద్, మహానది న్యూస్, నవంబర్ 21: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరాచల రామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపాలని భాగ్యనగర్ అర్చక పురోహిత సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు శ్రీనివా సాచార్యులు కోరారు. ఈ మేరకు ఉప్పల్, జనగాం డిపో మేనేజర్లకు ఆయన శనివారం విడివిడిగా వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 23 నుండి డిసెంబర్ 5 వరకు ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా నవంబర్ 27న ఎదుర్కోళ్ల మహోత్సవం, 28న స్వామివారి కల్యాణ మహోత్సవం, 29న రథోత్సవం వంటి ముఖ్య ఘట్టాలు ఉన్నాయని వివరించారు. ఈ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, కావున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా డిపోల నుండి జీడీకల్ గ్రామానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

సంపాదకీయం

అన్ని వివక్షలనూ తొలగించేలా వుండాలి

ఉన్నత విద్యా సంస్థల్లో వివక్షను అరికట్టేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి) జనవరి 13న 'ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహక నియమావళి-2026? (హెచ్.ఇ.ఐ.ఎస్) మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రధాన ఉద్దేశం మతం, జాతి, లింగం, జన్మస్థలం, వైకల్యం ఆధారంగా వివక్ష లేకుండా చూడటం. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక బలహీన వర్గాల పట్ల వివక్షను, కుల ఆధారిత వివక్షను నిలువరించడం దీని లక్ష్యం. వివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం జరిగిన పోరాటాలవల్ల ఈ మార్గదర్శకాలు వెలువడ్డాయి. అంతేగాని, ఇవేవీ బహుమతిగా వచ్చి పడినవి కాదు. ఈ మార్గదర్శకాలు పెద్ద చర్చకే దారితీశాయి. ఉన్నత వర్గాలవారు తీవ్రంగా నష్టపోతారని కొందరు?' ఇప్పటికే 2012 మార్గదర్శకాల ద్వారా ఎస్సి, ఎస్టి సెల్స్ ఉన్నాయి. మరి ఈ నూతన నిబంధనలు ఎందుకని?' మరికొందరు వాదిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ సిటీ మేజిస్ట్రేట్ అధికారి అలంకార్ అగ్నిహోత్రి ఏకంగా తన పదవికే రాజీనామా చేశారు. పలు సవరణలు చేయాలని కొందరు కోరుతున్నారు. అసలు ఈ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి? నిజంగా వీటి ద్వారా విద్యాసంస్థల్లో వివక్షను పోగొట్టగలమా? వీటి అమలు ఎలా ఉండబోతోంది? మరోవైపు సుప్రీంకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలైంది. వాదనలు విన్న కోర్టు స్టే విధించింది. దీనితో నూతన మార్గదర్శకాలలో ఎటువంటి మార్పులు జరుగుతాయనేది పెద్ద ప్రశ్నగానే మారింది.దేశంలో వివక్ష ఈ నాటిది కాదు. కులం పేరుతో, జాతి పేరుతో, లింగం పేరుతో వందల ఏళ్ళగా వివక్ష కొనసాగుతున్నది. వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే నమ్మగలమా? కానీ ఇది అక్షర సత్యం. పుట్టుకనే ఒక ''ఘోర ప్రమాదం''గా అభివర్ణించి వారిని ఆత్మహత్య చేసుకునే విధంగా పురికొల్పుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో రోహిత్ వేములపై ఇటువంటి దారుణమే జరిగింది. ముంబై లోని బివైఎల్ నాయర్ హాస్పిటల్‌లో పి.జి వైద్య విద్యార్థిని పాయల్ తాడ్వి గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవడంతో తోటి డాక్టర్ల వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. దర్శన్ సోలంకి కూడా బలవన్మరణానికి పాల్పడ్డారు. సోలంకి 2023 ఐఐటి బాంబేలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థి. తన కులం తెలిసిన తర్వాత తోటి విద్యార్థుల ప్రవర్తనలో మార్పు వచ్చిందని, వివక్ష ఎదురవుతోందని కుటుంబ సభ్యులతో వాపోయిన కొద్దిరోజులకే ఆత్మహత్య చేసుకున్నారనే అంశాలకు కోర్టు విస్తుపోయింది. నూతన ఆలోచనలకు కేంద్రాలుగా ఉండాల్సిన విద్యాసంస్థలు కుల వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం చేదు నిజం. ఇలాంటి కేసులపై కోర్టులు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా యుజిసి మార్గదర్శకాలు తయారు చేసింది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2014 నుండి 2021 మధ్య కాలంలో ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత విద్యాసంస్థల్లో 122 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, వారిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి సామాజిక వర్గాలకు చెందినవారే ఉన్నారు. యుజిసి గణాంకాల ప్రకారం ఈ దశాబ్ద కాలంలో కుల వివక్ష ఫిర్యాదులు 118 శాతం పెరిగాయి. విద్యార్థుల నమోదులో 14 శాతం ఎస్సి వర్గాల విద్యార్థులు ఉంటే, అధ్యాపక వృత్తి వచ్చేసరికి కేవలం 6 శాతానికి పడిపోతోందని అఖిల భారత ఉన్నత విద్యా సర్వే-2025 (ఎ.ఐ.ఎస్.హెచ్.ఇ) గణాంకాలు చెబుతున్నాయి. 2012 మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికే అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సి, ఎస్టి సెల్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలు, గ్రీవెన్స్ పోర్టళ్లు ఉన్నాయి. అయినప్పటికీ ఇన్ని వందల మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే వాటి అమలు అసంబద్ధంగా ఉండమే ఇందుకు ప్రధాన కారణం. యూనివర్సిటీలు, కాలేజీల్లో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అండగా ఉండటమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని ఇప్పటికే యుజిసి స్పష్టం చేసింది. అయితే దీని ప్రకారం దేశంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో 'ఈక్వల్ ఆపర్చునిటీ సెంటర్' (ఇ.ఒ.సి) ఏర్పాటు చేయడం తప్పనిసరి. వివక్షపై ఫిర్యాదులకు 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి. విచారణ గడువు లోపల ముగించాలి. దోషులుగా తేలితే శిక్షలు కఠినంగా అమలు చేయాలి. అవసరమైతే సంస్థలకు గుర్తింపు రద్దు చేయాలి. లేదా నిధులను ఆపేయాలి. దీనిలో ముఖ్యమైనది ఈ సెంటర్లలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మహిళలు, వికలాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది. 2012 నాటి నిబంధనల మాదిరిగా కాకుండా?నూతన నిబంధనలను ప్రజాస్వామ్యబద్ధంగా అమలు చేయాలి. ఐఐటి, ఐఐఎం, ఎయిమ్స్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో అమలు జరిగేలా అవసరమైన మార్పులు చేయాలి. ఈక్విటీ ఆపర్చునిటీ సెల్స్ విభాగాలు వర్శిటీల వైస్ ఛాన్సలర్ల అధీనంలో కాకుండా?నిష్పాక్షిక ప్రతినిధులతో ఉండాల్సిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయ పరిపాలనతో సంబంధం లేని ఎస్సి, ఎస్టి, ఓబిసి ప్రతినిధులు మెజారిటీగా ఉండే ఒక స్వతంత్ర చట్టబద్ధమైన కమిటీ ఉండాలి. విద్యార్థి ప్రతినిధులను 'మెరిట్' ఆధారంగా నామినేట్ చేయకుండా ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలి. దోషుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. దేశ్‌పాండే కమిటీ సిఫార్సు చేసినట్లుగా ఆరోపణను నిరూపించాల్సిన బాధ్యతను సంస్థలపైనే ఉంచాలి. యుజిసి సలహా కమిటీకి మించి స్వయంగా విచారణ చేపట్టే అధికారాలు సుమోటో కలిగిన జాతీయ పర్యవేక్షణ కమిషన్ ఉండాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళు గడుస్తున్నా కులం పేరుతో వివక్ష కొనసాగుతుండం దారుణం. సంఘ్? పరివార్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలను రుద్దుతూ సమాజాన్ని కులాల వారీగా విభజిస్తోంది. అంతటి వివక్షను రూపుమాపేందుకు మొదటి అడుగు వేస్తూనే దుర్వినియోగం అవుతాయనే సాకు చెప్పి మార్గదర్శకాలు రద్దు చేయాలని అనేక ఆందోళనలు చేయడం సిగ్గుచేటు. దీనికి స్వయంగా బిజెపి నాయకులు నిరసనకారులకు మద్దతు తెలియజేయడం వారి అసలు ఉద్దేశాన్ని తెలుపుతున్నది.

ఇరాన్ పాచిక.. హార్ముజ్!

మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి విడిపోయినట్లు కనిపిస్తున్నా, తెర వెనుక ఒక భారీ ఆర్థిక యుద్ధం మొదలైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ మధ్య కుదిరిన 'రెండు వారాల' తాత్కాలిక విరామం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అయితే, ఈ విరామం వెనుక ఇరాన్ వేసిన 'హార్ముజ్ టోల్' పాచిక ఇప్పుడు అంతర్జాతీయ చర్చకు దారితీస్తోంది. ఎందుకంటే మార్చి మధ్య వారంలోనే ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ హార్ముజ్ టోల్ ప్రతిపాదన తీసుకువచ్చారు. అంటే యుద్ధం అమెరికా మొదలుపెట్టినా.. యుద్ధం తర్వాత ఏం చేయాలన్న విషయంపై ఇరాన్ క్లారిటీతో ఉన్నదన్న విషయం అర్థమవుతుంది.




అణు దాడులు ఖాయమని, గల్ఫ్ యుద్ధం ముంచు కొస్తుందని ప్రపంచం భయపడుతున్న వేళ.. అనూహ్యంగా కాల్పుల విరమణ ప్రకటించడం వెనుక భారీ హైడ్రామా నడిచింది. అమెరికా తన 'ఆపరేషన్ మిడ్ నైట్ హామర్' ద్వారా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులకు సిద్ధమైన వేళ, ఆ గడువు ముగియడానికి కేవలం 90 నిమిషాల ముందు ట్రంప్ నుండి సీజ్‌ఫైర్ ప్రకటన వెలువడింది. ఇరాన్ కూడా వ్యూహాత్మకంగా హార్ముజ్ జలసంధిని మూసివేయబోవడం లేదని, దానికి బదులు టోల్ వసూలు చేస్తామని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన వెనుక పాకిస్తాన్ పేరు వినిపిస్తున్నా, అసలు సూత్రధారి మాత్రం చైనా అని తెలుస్తున్నది. ఎందుకంటే మార్చి 31న ఇస్లామాబాద్‌లో సౌదీ అరేబియా, టర్కీ, ఈజిప్టు దేశాల మంత్రులతో కీలక సమావేశం నిర్వహించిన వెంటనే పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ బీజింగ్ వెళ్లిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఇరాన్ ఈ శాంతి ఒప్పందానికి మొగ్గు చూపడం వెనుక చైనా ఇచ్చిన 'స్పష్టమైన హామీ' ఉందని విశ్లేషకులు భావి స్తున్నారు. చైనా తన చమురు అవసరాల కోసం హార్ముజ్ మార్గంపైనే ఆధారపడుతుంది. యుద్ధం జరిగితే చైనా ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది.. అందుకే 'యుద్ధం వద్దు - టోల్ కడతాం' అనే ఫార్ములాను చైనా తెరపైకి తెచ్చింది. ట్రంప్ కూడా చైనా పాత్రను ధ్రువీకరించడం గమనార్హం. ఏఎఫ్‌పీ వార్త సంస్థతో ఆయన మాట్లాడుతూ.. 'చైనా ఇరాన్‌ను టేబుల్ వద్దకు తెచ్చింది' అని అనడంతో ఈ విషయంలో క్లారిటీ వచ్చింది. ఇది అమెరికాకు ఒక 'గౌరవప్రదమైన నిష్క్రమణ' మార్గాన్ని ఇచ్చింది. మొత్తానికి ఈ నెల 10వ తేదీన శుక్రవారం ఇస్లామాబాద్‌లో జరిగే చర్చల్లో వచ్చే ఫలితంపైనే ఇరాన్, అమెరికా యుద్ధం ఆధారపడి ఉన్నది. హార్ముజ్ జలసంధి నుంచి వెళ్లే ప్రతి భారీ నౌక (వీఎల్‌సీసీ.. వెరీ లార్జ్ క్రూడ్ క్రూయిజ్) నుంచి 2 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 18.5 కోట్లు) వసూలు చేయాలని ఇరాన్ నిర్ణయించింది. ఒక నౌక సుమారు 20 లక్షల బ్యారెళ్ల ఆయిల్‌ని మోసుకెళ్తుంది. ప్రస్తుత మార్కెట్ ధర బ్యారెల్‌కు 100 డాలర్ల చొప్పున లెక్కిస్తే, ఒక నౌకలోని ఆయిల్ విలువ సుమారు 200 మిలియన్ డాలర్లు (రూ.1,850 కోట్లు) ఉంటుంది.

ఇరాన్ వసూలు చేసే 2 మిలియన్ డాలర్ల టోల్ వల్ల బ్యారెల్ ధరపై ఒక డాలర్ (రూ.92.25) అదనపు భారం పడుతుంది. యుద్ధానికి ముందు హార్ముజ్ నుంచి రోజుకు 100 నుండి 138 నౌకలు తిరిగేవి. ప్రస్తుత యుద్ధ విరామం తర్వాత, ట్రాఫిక్‌ను తిరిగి పునరుద్ధరిస్తే ఇరాన్ రోజుకు కనీసం 100 నౌకలను అనుమ తించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే వంద నౌకలకు 2 మిలియన్లు చొప్పున వసూలు చేస్తే 200మిలియన్ డాలర్లు (రూ.1,848కోట్లు) అవుతుంది. ఇక నెలకు 6 బిలియన్ డాలర్లు (రూ.55,440 కోట్లు), ఏడాదికి 70 నుంచి 90 బిలియన్ డాలర్లు (రూ.6.5 లక్షల కోట్ల నుంచి రూ.8.3 లక్షల కోట్లు) ఇరాన్ ఖాతాలో జమ కానున్నాయి.

జన్యులోపమే పార్కిన్సన్‌కు మూలం

18వ శతాబ్దంలో జేమ్స్ పార్కిన్ సన్ అనే ఆంగ్లవైద్యుడు ఒళ్ళు ఒణుకు వ్యాధి అనే పేరుతో మొదట దీన్ని నిర్వచించిన కారణంగా పార్కిన్సన్స్ వ్యాధి అంటారు. ఈ వ్యాధి వేదకాలంలోనే ప్రస్తావించబడింది. ఆయుర్వేద సంహితలో అంటే ప్రాచీన భారతీయ వైద్యశాస్త్రంలో ఈ వ్యాధి, దాని లక్షణాలు, చికిత్స పేర్కొన బడ్డాయి. నాటి వైద్యశాస్త్ర నిపుణులు దీన్ని కంపవాత మన్నారు. 2500 సంవత్సరాలకు పూర్వమే నైజింగ్ (ఔవతిఏతినిన) అనే చైనా వైద్యశాస్త్రంలో దీని గురించిన ప్రస్తావన వుంది. కంపవాతం ఆయుర్వేద రీత్యా ఒక నరాల జబ్బు. ఈ వ్యాధి సోకిన మనిషి కదలికలో వ్యత్యాసం కనిపిస్తుంది. కూర్చొని, పడుకొని ఉన్నంతసేపూ బాగుంటాడు. కాని లేచి నిలబడి కదలబోతే శరీరం వణికి ఇటూ అటూ కదిలిపోతూ పడిపోతుంటాడు. పార్కిన్సన్ వ్యాధిని ఇప్పటికీ కారణం తెలియని వ్యాధిగానే పరిగణిస్తు న్నారు. జన్యుపరంగా, పర్యావరణ కారణాలవల్ల ఈ వ్యాధి వస్తుంది. పర్యావరణ కాలుష్యం విషపదార్థాలు, ఎరువులు, డ్రగ్స్ (యాంటీ సైకోటికో, వాంతి వచ్చే మందులు) తయారీ, తరచుగా తలనొప్పి తదితర కారణాలతో పార్కిన్సన్ వ్యాధి ముడిపడి ఉంది. మెదడులో ఉత్పన్నమయ్యే డోపమైన్ కణాలు తగ్గిన పక్షంలో ఈ వ్యాధి వచ్చినట్టు నిర్ధారణ చేసుకోవచ్చు. ప్రొటీనోపతి (ప్రోటీన్లకు సంబంధించిన రుగ్మత) వల్ల పార్కిన్సన్ వ్యాధివచ్చే అవకాశముంది. పార్కిన్సన్ వ్యాధి సర్వసాధారణ వ్యాధి. ఇది సమాజంలో ప్రబలంగా ఉంది. 60 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు ఇది వస్తుంది. దీన్ని వృద్ధాప్యంలో వచ్చే అంగవైకల్య వ్యాధిగా పరిగణిస్తారు. "వణుకుడు రోగం" లేక "పార్కిన్సన్స్ వ్యాధి" నాడీ కణాలను (నరాల కణాలను) దెబ్బ తీయడం ద్వారా ప్రగతిశీల మెదడు దెబ్బకు దారితీస్తుంది. 'డోపమైన్' అని పలవబడే న్యూరోట్రాన్స్మిటర్ ద్వారా మెదడు అంతటా సంకేతాలు ప్రసరించే బాధ్యత ఈ నాడీ కణాలదే. సాధారణ పరిస్థితులలో, మృదువైన, సమతుల్య కండరాల సమన్వయాన్ని డోపమైన్ సహాయంతో సాధించవచ్చు. ఈ డోపామైన్ అనే ఈ న్యూరోట్రాన్స్మిటర్ లేకపోవడం మూలంగానే "పార్కిన్సన్స్ వ్యాధి" లేక వణుకుడు రోగం మనుషుల్లో సంభవిస్తుంది. పార్కిన్సన్స్ వ్యాధి యొక్క ప్రారంభ మరియు అత్యంత సాధారణ లక్షణాలు శరీరంలోని అవయవాల్లోని ఎదో ఒక భాగంలో... చేతులు లేదా కాళ్ళు లేదా దవడ లోనైనా, వణుకుడు రావడం. చేయి విశ్రాంతి దశలో ఉన్నప్పుడు ప్రకంపన లేదా వణుకు సాధారణంగా గుర్తించ బడుతుంది, సాధారణంగా చూపుడు వేలుకు వ్యతిరేకంగా బొటనవేలు యొక్క కదలికను చూడవచ్చు. దీని రెండవ లక్షణం సాధారణంగా కండరాల పెడసరం లేదా కండరాలు బిగదీయడం. మనిషి స్వేచ్ఛా చలన వలయాల్ని కుంటుపరుస్తూ (పరిమితం చేస్తూ) అనియంత్రితమైన కండరాల పెడసరం లేక కండరాలు పట్టేయడ మనేది వణుకుడు వ్యాధి లక్షణం.వ్యాధికి గురైన వ్యక్తులు చేపట్టిన ఏదైనా పనియొక్క వేగంలో క్రమమైన తగ్గుదలను చూపుతారు. స్నానం లేదా తినడం వంటి సాధారణ కార్యకలాపాల్ని పూర్తి చేయడంలో కూడా వీళ్ళు అసాధారణంగా ఎక్కువసేపు తీసుకోవాల్సి వస్తుంది.సాపేక్షంగా అరుదుగా ఉండే లక్షణాలలో భయము, చొంగ కార్చడం, చర్మ సమస్యలు, మూత్ర సమస్యలు, లైంగిక అసమర్థత ఉంటాయి. వ్యాధి బాధితుడి వణుకుడు గణనీయంగా సదరు వ్యక్తి మాటల్ని మరియు చేతివ్రాతను దెబ్బ తీస్తుంది. వణుకుడు రోగానికి సంభావ్య కారణాలను గుర్తించడానికి పరిశోధన కొనసాగుతున్నప్పటికీ, అదిప్పటికీ తెలియదు. జన్యు కారకాలు మరియు కొన్ని పర్యావరణ పరిస్థితుల్ని వణుకుడు జబ్బుకు ప్రమాద కారకాలుగా భావిస్తారు.

రబీ సాగుపై నీలినీడలు..!



హైదరాబాద్ (న్యూస్ పల్స్)

ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి.ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఇందులో వరి విస్తీర్ణం 57 లక్షల ఎకరాలకు పరిమితమైంది. ప్రభుత్వం ఆరుతడి పంటలు వేయాలని ముందే హెచ్చరించింది. అయినా రైతులు బోరుబావుల మీద ఆశలతో పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు చేతికి వచ్చే దశలో నీరు అందక పంటలు ఎండుముఖం పట్టాయి. రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చి పంటలను కాపాడుకోవడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.యాసంగి సీజన్ రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతాంగానికి అతిపెద్ద సవాలుగా మారుతోంది. ఎల్ నినో ఎఫెక్ట్ వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. దీనికి తోడు వేసవి కాలం కూడా తోడైతే పరిస్థితి మరింత దిగజారిపోతుంది. రబీ సాగు పూర్తిగా బోరుబావుల మీదనే ఆధారపడి ఉంటుంది. భూగర్భ జలాలు పడిపోవడం వల్ల బోర్లు సరిగ్గా పనిచేయడం లేదు. విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్షించారు. విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయాలని చెప్పారు. ఓపెన్ మార్కెట్లో కొందామన్నా కరెంటు దొరకని పరిస్థితి ఏర్పడింది. పరోక్షంగా కోతలు తప్పవనే సంకేతాలు రావడంతో అన్నదాతల్లో ఆందోళన పెరిగింది. గత యాసంగితో పోలిస్తే ఈసారి సాగు విస్తీర్ణం భారీగా తగ్గే అవకాశం ఉంది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈసారి రబీలో 50 లేదా 60 లక్షల ఎకరాలకు మించి సాగు జరిగే అవకాశం కనిపించడం లేదు.ప్రస్తుత పరిస్థితుల్లో రబీ సాగు క్రాప్ హాలీడే వైపు వెళ్తుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఖరీఫ్‌లో పంటలు వేసి ఆర్థికంగా నష్టపోయిన రైతులు అప్పులపాలయ్యారు. ఇప్పుడు మళ్లీ యాసంగిలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరి దగ్గరా డబ్బులు లేవు. బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ప్రైవేట్ అప్పులు చేస్తే వడ్డీలు కట్టలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో స్వచ్ఛందంగా క్రాప్ హాలీడే ప్రకటించాలా లేక ప్రభుత్వం చెప్పినట్లు ఆరుతడి పంటలు వేయాలా అని ఆలోచిస్తున్నారు. కూరగాయలు పండించినా మార్కెట్లో సరైన గిట్టుబాటు ధర దొరుకుతుందనే నమ్మకం లేదు. మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం రైతులను మరింత కలవరపెడుతోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త ప్రణాళికలు రచిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. అధికారులు మాత్రం కేవలం వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాలని పదే పదే సూచిస్తున్నారు. కానీ రైతులు మాత్రం పెట్టుబడి భద్రత లేక వెనుకంజ వేస్తున్నారు.సాగునీటి సమస్యతో పాటు రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య కూడా తీవ్రరూపం దాల్చనుంది. రిజర్వాయర్లలో నిల్వ ఉన్న నీరు సరిపోతుందా లేదా అనే సందేహం అధికారుల్లో నెలకొంది. గ్రామాలకు, పట్టణాలకు తాగునీరు అందించడం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారుతోంది. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన ముగించుకుని రాగానే ఈ అంశంపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఎలాంటి నష్టపరిహారం ప్రకటిస్తారోనని రైతులు చూస్తున్నారు. విద్యుత్ కోతలు లేకుండా చూస్తామని హామీ ఇస్తేనే రైతులు ముందుకు వస్తారు. లేదంటే సాగుకు దూరంగా ఉండటమే మేలని భావిస్తున్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల కేవలం వ్యవసాయ రంగం మాత్రమే కాకుండా అనుబంధ రంగాలు కూడా దెబ్బతిన్నాయి. పాల ఉత్పత్తి తగ్గిపోవడం, పశువులకు దాణా దొరకకపోవడం రైతులను కృంగదీస్తోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. ఈ క్లిష్ట పరిస్థితిని ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుంది, రైతులకు ఏవిధంగా భరోసా ఇస్తుంది అనేది రానున్న కాలంలో తేలనున్న ప్రధానమైన అంశం.ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి సమగ్రమైన కార్యాచరణ అవసరం. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సహాయం అందించాలి. గతంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించి పగటిపూటే 9 గంటల విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. లేదంటే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఆందోళనలకు దిగే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను ప్రోత్సహించి నీటిని వృథా కాకుండా చూడాలి. అధికారుల పర్యవేక్షణలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తేనే కొంతవరకు నష్టాన్ని తగ్గించవచ్చు. లేదంటే వ్యవసాయ రంగానికి కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వచ్చే యాసంగి సీజన్ రాష్ట్రంలో రైతుల జీవితాలను తలకిందులు చేసేలా కనిపిస్తోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి సరైన నిర్ణయాలు తీసుకుంటేనే అన్నదాతలు ఆత్మహత్యల బారిన పడకుండా బతకగలరు.

మొన్న మైక్రోసాఫ్ట్.. నిన్న ఎయిర్‌లైన్స్ నేడు బ్యాంకులు
అమెరికాను వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు

అగ్రరాజ్యం అమెరికాను వరుస సాంకేతిక సమస్యలు కలవరపెడుతున్నాయి. మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం, విమానయాన రంగంలో ఏటీసీ నెట్‌వర్క్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తిన కొద్దిరోజులకే తాజాగా ప్రముఖ బ్యాంకుల వ్యవస్థలు కూడా మొండికేశాయి. సాంకేతిక సమస్యల కారణంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవల్లో కస్టమర్లకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ముఖ్యంగా జేపీ మోర్గాన్ చేజ్ వ్యవస్థలో తలెత్తిన సాఫ్ట్‌వేర్ బగ్ కారణంగా వేలాది మంది ఖాతాదారులు తమ ఖాతాలను యాక్సెస్ చేయలేక, నగదు లావాదేవీలు పూర్తి చేయలేక ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రభావం ఇతర బ్యాంకులతో జరిగే లావాదేవీలపైనా పడటంతో బ్యాంక్ ఆఫ్ అమెరికా, వెల్స్ ఫార్గో, యూఎస్ బ్యాంక్, ట్రూయిస్ట్ ఖాతాదారులపై కూడా పడింది.చేజ్ సేవలపై వేలల్లో ఫిర్యాదులు: సోమవారం ఉదయం నుంచే అమెరికాలోని పలు బ్యాంకుల ఆన్‌లైన్ సేవలను వినియోగించడంలో సమస్యలు మొదలయ్యాయి. ఈ సమస్య గురించి డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్‌లో భారీగా ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా అమెరికాలో ఆస్తుల పరంగా అతిపెద్ద బ్యాంక్ అయిన చేజ్ సేవలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఫార్చ్యూన్ కథనం ప్రకారం.. మధ్యాహ్నం 1.30 గంటల (స్థానిక కాలమాన ప్రకారం) తర్వాత సుమారు 4,500 ఫిర్యాదులు నమోదుకాగా.. 2.22 గంటల సమయానికి ఆ సంఖ్య 20 వేలు దాటింది. సీబీఎస్ న్యూస్ ప్రకారం.. మధ్యాహ్నం 2 గంటల సమయానికి చేజ్ సేవలపై దాదాపు 4,800 మంది సమస్యలను నివేదించారు. ఖాతాదారులు తమ ఆన్‌లైన్ ఖాతాల్లోకి లాగిన్ కాలేకపోవడం, బ్యాలెన్స్ చెక్ చేసుకోలేకపోవడం, నగదు బదిలీలు, వైర్ ట్రాన్స్‌ఫర్లు పూర్తి చేయలేకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొన్నారు. మొబైల్ బ్యాంకింగ్ సేవల్లోనూ ఇబ్బందులు తలెత్తాయి. కొన్ని చేజ్ బ్యాంకు శాఖల్లోనూ లావాదేవీలు నిలిచిపోయినట్లు కస్టమర్లు తెలిపారు. టెక్సాస్‌లోని డల్లాస్ శాఖకు వెళ్లిన ఓ ఖాతాదారుడు చెక్కు డిపాజిట్ చేయడానికి ప్రయత్నించగా.. సిస్టమ్ పనిచేయడం లేదని సిబ్బంది చెప్పినట్లు సీబీఎస్ న్యూస్‌కు వివరించాడు. మరికొందరు నగదు డిపాజిట్లు, ఉపసంహరణలు చేయలేకపోయారు. సైబర్ దాడి కాదు.. సాఫ్ట్‌వేర్ బగ్ వల్లే సమస్య!: తమ ఆన్-ప్రిమైజ్ హార్డ్‌వేర్ సిస్టమ్‌లలో సాఫ్ట్‌వేర్ బగ్ కారణంగా తాత్కాలిక సమస్య తలెత్తినట్లు జేపీ మోర్గాన్ చేజ్ ప్రతినిధి వెల్లడించారు. ఇది సైబర్ దాడి కాదని, అలాంటి ఆధారాలేవీ లేవని



స్పష్టం చేశారు. ఖాతాదారులు తమ ఖాతాలు, నిధులను యథావిధిగా యాక్సెస్ చేయవచ్చని.. అయితే కొన్ని లావాదేవీలు పూర్తవడానికి సాధారణం కంటే ఎక్కువ సమయం పడుతోందని తెలిపారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థను ప్రభావితం చేసిన సమస్య కాదని చేజ్ స్పష్టం చేసింది. తమతో లావాదేవీలు జరిపే సందర్భాల్లో మాత్రమే ఇతర బ్యాంకులకు ఆలస్యం ప్రభావం ఉండవచ్చని వివరించింది. అంటే ఇతర బ్యాంకుల వ్యవస్థలు పూర్తిగా నిలిచిపోలేదని, చేజ్‌తో అనుసంధానమైన లావాదేవీల్లో మాత్రమే కొందరు ఖాతాదారులకు సమస్యలు ఎదురయ్యాయని తెలిపింది. జెల్లే చెల్లింపులపైనా ప్రభావం: అమెరికాలో ప్రముఖ డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్ అయిన జెల్లే ద్వారా నగదు పంపడం, స్వీకరించడంలోనూ కొందరు ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే తమ నెట్‌వర్క్ సక్రమంగానే పనిచేస్తోందని జెల్లే స్పష్టం చేసింది. బ్యాంకుల సాంకేతిక సమస్యల వల్ల తమ వేదిక ద్వారా జరిగే చెల్లింపుల్లో ఆలస్యం ఏర్పడవచ్చని తెలిపింది. యూఎస్ బ్యాంక్ కూడా తమ వ్యవస్థలు నేరుగా ప్రభావితం కాలేదని వెల్లడించింది. అయితే ఇతర ఆర్థిక సంస్థలతో జెల్లే ద్వారా నగదు పంపే లేదా స్వీకరించే ఖాతాదారులకు లావాదేవీల్లో ఆలస్యం ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

పేదరికం నుంచి బయటపడ్డా.. బతుకులు మారలే
50 కోట్ల మందికి ఇంకా కష్టాలే : రాజ్‌సమంద్

కడుపులో ముళ్లు మొలిచినా ఆకలి బాధంత ఉండదు' అని రాజస్థాన్‌లోని రాజ్‌సమంద్ జిల్లాకు చెందిన హేమా ప్రజాపత్ (25) అంటున్నది. నెలాఖరు వచ్చేసరికి ఆమె ఇంటి వంటగదిలోని అరలు ఖాళీ అవుతున్నాయి. భర్త హరి ప్రజాపత్ అప్పుల్లో మరింత కూరుకుపోతున్నడు. ఇంట్లోని ఆహారంలో ఎక్కువ భాగాన్ని కొడుకు(9) దివ్యాంశ్‌కే కేటాయించాల్సి వస్తున్నది. అయితే, అధికారిక లెక్కల్లో హేమ కుటుంబం ఇక పేద కుటుంబం కాదు. ముగ్గురు సభ్యులున్న తన కుటుంబంపై హేమ నెలకు రూ.11,000 ఖర్చు చేస్తున్నది. ప్రపంచ బ్యాంకు నిర్దేశించిన పేదరిక రేఖ ప్రకారం ఇంత కుటుంబానికి నెలకు సుమారు రూ.7,380 ఆదాయం లేదా వ్యయం ఉంటే సరిపోతుంది. హేమ కుటుంబ ఖర్చు ఆ పరిమితికంటే సుమారు 49 శాతం ఎక్కువగా ఉన్నది.పేదలపై లెక్కలు లేవు: ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న భారత్‌లో పేదల సంఖ్యపై ప్రభుత్వం స్వయంగా లెక్కలు ప్రకటించడం లేదు. వినియోగ వ్యయాల ఆధారంగా అధికారిక పేదరిక అంచనాను పదేండ్లకుపైగా విడుదల చేయలేదు. దీంతో అంతర్జాతీయ పోలికలకు వీలుగా కొత్త వినియోగ సర్వేలు, తన సొంత పేదరిక పరిమితులను ఉపయోగించి ప్రపంచ బ్యాంకే అంచనాలు ఇస్తున్నది. ఇటీవలి ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం 2011 నుంచి 2023 మధ్య భారత్ దాదాపు 50 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చింది. ఇదే కాలంలో తీవ్ర పేదరికం 27.1 శాతం నుంచి 2.6 శాతానికి తగ్గింది. ఇంత పెద్ద స్థాయిలో పేదరిక నిర్మూలనలో చైనా మాత్రమే పోల్చదగిన ఫలితం సాధించింది. నాలుగు దశాబ్దాల్లో చైనా 80 కోట్లకుపైగా మందిని తీవ్ర పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చింది. భారత్ సాధించిన పురోగతి ముఖ్యమైనదేనని పలువురు ఆర్థికవేత్తలు చెప్తున్నారు. ఈ లెక్కలను గణించే ప్రపంచ బ్యాంకు విధానంపై సందేహాలకు తావులేదని వారు అంటున్నారు. అయితే, పేదరికాన్ని ఓడించామని చెప్పడానికి దేశం ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉన్నదని కూడా వారు పేర్కొంటున్నారు.మరికొందరు ఆర్థికవేత్తలు ప్రపంచ బ్యాంకు విస్తృత నిర్ధారణలను ప్రశ్నిస్తున్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో భారత్ సొంతంగా పేదరిక అంచనాలు వేయడానికి ముందుకు రాకపోవడంపైనా సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ అకడమిక్, రాజకీయ విభేదాల వెనుక మరో వాస్తవం కనిపిస్తున్నది. పేదరిక పరిమితి దాటినట్టు లెక్కల్లో కనిపిస్తున్న లక్షలాది కుటుంబాలు ఇప్పటికీ కొరతల మధ్యనే జీవిస్తున్నాయి.

ట్రంప్‌కు షాక్ విదేశీ విద్యార్థులకు కోర్టు ఊరట



అమెరికా లో చదువుతున్న విదేశీ విద్యార్థులు, జర్నలిస్టులకు భారీ ఊరటనిస్తూ అక్కడి ఫెడరల్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. విదేశీ విద్యార్థులు, జర్నలిస్టుల నివాస గడువు పరిమితికి సంబంధించి ట్రంప్ యంత్రాంగం తీసుకొచ్చిన సరికొత్త నిబంధనను యూఎస్ ఫెడరల్ జడ్జి కొట్టివేశారు. ఎఫ్-1, జె-1, ఎ వీసాలు ఉన్నవారికి నివాస కాలపరిమితిని భారీగా కుదిస్తూ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం 2026లో నిబంధనలు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. వాస్తవానికి దీనిపై సెప్టెంబర్ 14నే కోర్టు ఇంజంక్షన్ ఆర్డర్ జారీ చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా, సహేతుకత లోపం, అధికార దుర్వినియోగంతో ఉందని జడ్జి ఎఫ్ డెన్నిస్ స్లేయర్ వ్యాఖ్యానించారు. విదేశీ విద్యార్థులకు అవకాశాలు కల్పించడం అనేది కాంగ్రెస్ పని అని న్యాయమూర్తి వెల్లడించారు. దానిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోం ల్యాండ్ సెక్యూరిటీ అడ్డుకోవడానికి యత్నిస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ వీసాలున్న విదేశీ విద్యార్థులు, ఏ వీసాలున్న విదేశీ పరిశోధకులు, ప్రొఫెసర్లు, ఎ వీసాలున్న విదేశీ జర్నలిస్టులకు ఈ తీర్పుతో ఊరట లభించినట్లైంది. పాత నిబంధనల ప్రకారం ఎఫ్, జే వీసాలపై వచ్చే వారు తమ కోర్సు లేదా పరిశోధన పూర్తయిన తర్వాత కూడా నిబంధనలకు లోబడి అమెరికాలో ఉండే అవకాశం లభించేది. కానీ, కొత్త నిబంధనలతో విద్యార్థులు, ఎక్ఛ్సేంజ్ విజిటర్లకు 4 సంవత్సరాల గడువే ఇచ్చారు. పొడిగింపు అవసరమైతే మళ్లీ ఇమిగ్రేషన్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. విదేశీ జర్నలిస్టులకు గతంలో 5 ఏళ్ల వరకు అవకాశం ఉండేది. దానిని 240 రోజులకు కుదిస్తూ ట్రంప్ సర్కారు నిబంధన తీసుకొచ్చింది. ఇక చైనా జర్నలిస్టులకు దీనిని 90 రోజులకే పరిమితం చేశారు.

హుస్సేన్ సాగర్ టూ ప్రకాశం బ్యారేజ్ సీప్లేన్

హైదరాబాద్, : హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ నీటిపై విమానం వేగంగా దూసుకెళ్లి ఆకాశంలోకి ఎగరడం, క్షణాల్లో కృష్ణా తీరానికి చేరుకుని విజయవాడ ప్రకాశం బ్యారేజీ జలాల్లో ల్యాండ్ అవ్వడం.. వినడానికే ఎంతో అద్భుతంగా అనిపించే ఈ ఊహ త్వరలోనే నిజరూపం దాల్చేలా కనిపిస్తోంది. ఇప్పటివరకు హైదరాబాద్-విజయవాడ నగరాల మధ్య నిత్యం వేలాది మంది ప్రయాణికులు జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ రైళ్లు, శంషాబాద్-గన్నవరం విమాన సర్వీసులపై ఆధారపడుతున్నారు. అయితే, సాధారణ రవాణా వ్యవస్థకు పూర్తి భిన్నంగా, ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సాగే అత్యాధునిక సీప్లేన్ సేవలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఈ సర్వీసులు ప్రారంభమైతే ప్రయాణ సమయం ఆదా కావడమే కాకుండా, తెలుగు రాష్ట్రాల పర్యాటక రంగానికి ఊహించని సరికొత్త ఊపు లభిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా సాహసోపేత, జల పర్యాటకాన్ని ఇష్టపడే దేశ, విదేశీ పర్యాటకులకు ఇదొక అద్భుతమైన అనుభూతిని అందిస్తుందనడంలో సందేహం లేదు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి ప్రాధాన్యతనిస్తూ, నూతన పర్యాటక పాలసీని రూపొందించి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో దిల్లీ పర్యటన సందర్భంగా కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రితో భేటీ అయినప్పుడు హుస్సేన్‌సాగర్-ప్రకాశం బ్యారేజీల మధ్య సీప్లేన్ సేవల నిర్వహణ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సమావేశం అనంతరం ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసే ప్రక్రియ ఊపందుకుంది.దీనిలో భాగంగా భారత విమానాశ్రయాల సంస్థ (ఏఏఐ)కి చెందిన ఉన్నతాధికారుల ప్రత్యేక బృందం క్షేత్రస్థాయిలో సమగ్ర అధ్యయనం



చేపట్టింది. రాష్ట్ర పర్యాటకశాఖ, హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) ఉన్నతాధికారులతో కలిసి ఏఏఐ ప్రతినిధులు హుస్సేన్‌సాగర్‌లోని వివిధ ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. జల విమానాలు సురక్షితంగా నీటిపై దిగేందుకు (ల్యాండింగ్), పైకి ఎగిరేందుకు (టేకాఫ్) అవసరమైన నీటి లోతు, ఉపరితల వైశాల్యం, ప్రవాహ వేగం వంటి సాంకేతిక అంశాలను లోతుగా లెక్కించారు. దీంతోపాటు విమానం నీటిపై ప్రయాణించే మార్గం (ట్యాక్సీ పార్క్), ప్రయాణికులు ఎక్కేందుకు మరియు దిగేందుకు వీలుగా జెట్టీలు, ప్యాసింజర్ టెర్మినల్ సదుపాయాలు ఎక్కడ ఏర్పాటు చేయవచ్చనే అంశాలపై సమగ్ర పరిశీలన జరిపారు.హుస్సేన్‌సాగర్‌లో చేపట్టిన క్షేత్రస్థాయి తనిఖీలకు సంబంధించిన అన్ని సాంకేతిక, పర్యావరణ వివరాలతో ఏఏఐ నిపుణుల బృందం త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను (డీపీఆర్ రూపంలో) సమర్పించనుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు, నిధుల కేటాయింపు, ఏజెన్సీల ఎంపికపై కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

ఒంటరి మగాళ్లే టార్గెట్
గే అని నమ్మించి ఇంటికెళ్లి చోరీలు

హైదరాబాద్: గేలుగా నమ్మించి.. మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టయ్యింది. గ్రిండర్ డేటింగ్ యాప్ ద్వారా పరిచయాలు పెంచుకుని, ఒంటరి మగాళ్లే లక్ష్యంగా దోపిడీకి పాల్పడుతున్న గ్యాంగ్‌ను మల్కాజిగిరి పోలీసులు పట్టుకున్నారు. మత్తు పదార్థాలు కలిపిన బీర్‌లు తాగించి, వారు స్పృహ కోల్పోగానే బంగారు ఆభరణాలతో పాటు అందినకాడికి దోచుకుకుంటున్నట్లు వరుస ఫిర్యాదులు అందడంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ముఠాలో ఐదుగురిని అరెస్టు చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. ఈ కేసు వివరాలను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి సోమవారం ఉన్నతాధికారులతో కలిసి మీడియా సమావేశంలో వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌కు చెందిన మహ్మద్ ఆరిఫ్ (24) హైదరాబాద్‌లోని కృష్ణానగర్‌లో ఉంటూ తెలుగు సినిమా సాంకేతిక బృందంలో సహాయకుడిగా పనిచేస్తున్నాడు. గతంలో సినిమా రంగానికి చెందిన సహాయ నటులు, నటీమణులతో స్నేహం పేరుతో పరిచయాలు పెంచుకుని దోపిడీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఓ ఘటనలో పట్టుబడిన తర్వాత అతడికి పరిచయమైన వ్యక్తి ద్వారా గ్రిండర్ యాప్ గురించి తెలుసుకున్నాడు. ఈ యాప్ ద్వారా కొత్త వ్యక్తులతో పరిచయాలు పెంచుకుని వారి విలువైన వస్తువులను దోచుకోవచ్చని భావించాడు. ఆ ఆలోచనతోనే మరికొందరిని కలుపుకొని ముఠాగా ఏర్పడ్డాడు. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన తేజావత్ సంతోష్ (25), కర్నూలుకు చెందిన రెడ్డిగారి దినేశ్‌కుమార్‌రెడ్డి (32), ఖమ్మం జిల్లా ఆరెకోడు తండాకు చెందిన విద్యార్థులు బానోతు విద్యాసాగర్ (21), బానోతు కార్తీక్ (18)తో పరిచయం ఏర్పడింది. బాలానగర్‌లో నివసించే దినేశ్ గతంలో పలు ఆసుపత్రుల్లో వైద్యుడిగా పనిచేశాడు. అతడికి ఒకే కిడ్నీ ఉండటంతో ఎక్కువగా కష్టపడలేక, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ మోసాలకు సహకరించినట్లు పోలీసులు వెల్లడించారు. మరో నిందితుడు చందు కూడా వీరితో కలిసి నేరాలకు పాల్పడ్డాడు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. వీడియో కాల్స్‌తో బాధితులపై నిఘా: ఆరిఫ్ తొలుత ఈ తరహా పరిచయాల ద్వారా బాధితులను గుర్తించి దోపిడీకి పాల్పడే విధానాన్ని అనుసరించగా, తర్వాత సంతోష్, దినేశ్ సహా మరికొందరితో కలిసి కార్యకలాపాలను విస్తరించాడు. సంతోష్ విద్యాసాగర్, కార్తీక్‌లతో మరో బృందాన్ని ఏర్పాటు చేసుకుని ఈ నేరాలను మరింత విస్తరించేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ముఠా సభ్యులు గ్రిండర్ యాప్‌లో ప్రొఫైళ్లు సృష్టించి, అందులోని వ్యక్తులకు సందేశాలు పంపేవారు. ఎదుటివారితో చనువుగా మాట్లాడుతూ స్నేహం పెంచుకునేవారు. ఆ తర్వాత వీడియో కాల్స్ చేసి వారితో మరింత సన్నిహితంగా మెలిగేవారు. ఈ సంభాషణల సమయంలో బాధితుల ఒంటిపై ఉన్న బంగారు గొలుసులు, ఉంగరాలు, ఇతర ఆభరణాలను గమనించేవారు. వారు మద్యం తాగే అలవాటు ఉందా? ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారా? ఎక్కడ నివసిస్తున్నారు? అనే వివరాలను కూడా సేకరించేవారు. బాధితుల పరిస్థితిని పూర్తిగా అంచనా వేసిన తర్వాత ఏకాంతంగా కలుద్దామని ప్రతిపాదించేవారు. ఇందుకు అంగీకరించినవారి ఇళ్లకు వెళ్లేందుకు సిద్ధమయ్యేవారు. ఈ విధంగా ముందుగానే బాధితుల గురించి సమాచారం సేకరించడం వల్ల ఎక్కడికి వెళ్లాలి? ఎవరిని లక్ష్యంగా చేసుకోవాలి? అనే విషయాలపై వారికి స్పష్టత ఉండేది.బీర్‌లో మత్తు పదార్థాలు కలిపి.. స్పృహ కోల్పోగానే దోపిడీ: బాధితులను కలిసేందుకు వెళ్లేటప్పుడు నిందితులు తమ వెంట బీర్ బాటిళ్లు తీసుకెళ్లేవారు. ఇంట్లోకి వెళ్లిన తర్వాత వారితో కలిసి మద్యం సేవిస్తున్నట్లు నటించేవారు. ఈ క్రమంలో ఒకరు బాధితుడి దృష్టిని మరల్చుతుండగా, మరొకరు బీర్‌లో మత్తు కలిగించే పదార్థాన్ని కలిపేవారు. అనంతరం ఆ బీర్‌ను బాధితుడికి ఇచ్చేవారు. అది తాగిన తర్వాత బాధితుడు స్పృహ కోల్పోయేవాడు. ఇదే అదనుగా భావించిన నిందితులు బాధితుల ఒంటిపై ఉన్న బంగారు గొలుసులు, ఉంగరాలు, ఇతర ఆభరణాలను తీసుకునేవారు. ఇంట్లో దాచిన విలువైన వస్తువులు, నగదు కనిపిస్తే వాటినీ దోచుకుని అక్కడి నుంచి వెళ్లిపోయేవారు. బాధితులకు స్పృహ వచ్చిన తర్వాత తమ ఆభరణాలు, విలువైన వస్తువులు కనిపించకపోవడంతో మోసపోయినట్టు గుర్తించి

కాంగ్రెస్ వ్యూహాలకు ఎదురుదెబ్బలు!



హైదరాబాద్, : తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ దూకుడు పెంచింది. ఆ పార్టీ దూకుడును అడ్డుకునేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది. అయినప్పటికీ ఆశించిన ఫలితాలు రావడం లేదు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు, సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదవుతున్న కేసులు కోర్టుల్లో నిలవట్లేదు. బలమైన సెక్షన్లు నమోదు చేయకపోవడంతో కేసులు కోర్టుల్లో వీగిపోతున్నాయి. ఇది అధికార పార్టీ వర్గాల్లో తీవ్ర కలవరం రేపుతోంది. రాజకీయ ప్రత్యర్థుల దూకుడుకు కళ్లెం వేయాలని భావిస్తున్న కాంగ్రెస్ వ్యూహాలు అడుగుడుగునా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తమను అప్పటి ప్రభుత్వం ఎలా వేధించిందో, ఎన్నిసార్లు జైలుకు పంపిందో కాంగ్రెస్ నేతలు పదే పదే గుర్తుచేసుకుంటున్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అదే స్థాయిలో ప్రతిపక్ష నేతలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని భావించినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డిని, ఇతర ప్రముఖ నాయకులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై అధికార పార్టీ నేతలు పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు.అయితే.. పోలీసులు నమోదు చేస్తున్న కేసుల్లో గట్టి సెక్షన్లు ఉండటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నామమాత్రపు సెక్షన్ల కారణంగా నిందితులు సులభంగా కోర్టుల నుంచి ఊరట పొందుతున్నారు. జ్యుడీషియల్ రిమాండ్ దక్కకపోగా, కొద్ది గంటల్లోనే బెయిల్ పై బయటకు వస్తున్నారు. ఇది కాంగ్రెస్ శ్రేణులను నిరుత్సాహపరుస్తోంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయి. గతంలో తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కఠినమైన పోలీసు చర్యలను ఎదుర్కొన్నామని.. కానీ ఇప్పుడు ప్రతిపక్షాలపై అలా ఎందుకు వ్యవహరించలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ భవిష్యత్తులో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తమ పరిస్థితి ఏమిటనే అభద్రతాభావం కొందరు నేతల్లో కనిపిస్తోంది.పోలీస్ యంత్రాంగం సరైన లీగల్ సెక్షన్లను ప్రయోగించడంలో విఫలమవుతోందని, దీనివల్ల అధికార పార్టీ పరువు పోవడంతో పాటు ప్రత్యర్థులకు రాజకీయ మైలేజీ దక్కుతోందని పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము ఫిర్యాదులు ఇస్తున్నప్పటికీ, తగిన ఆధారాలతో కూడిన పటిష్టమైన ఎఫ్ఐఆర్‌లు నమోదు కాకపోవడం వల్ల ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని వాపోతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో కీలక చర్చ జరుగుతోంది. ఎంతమందిపై కేసులు పెట్టామనేదాని కంటే, పెట్టిన కేసులు ఎంత బలంగా ఉన్నాయనే దానిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. సోషల్ మీడియా పోస్టులు లేదా వ్యక్తిగత విమర్శల విషయంలో ప్రత్యర్థులను న్యాయపరంగా గట్టిగా నిలువరించాలంటే మరింత లోతైన లీగల్ రీసెర్చ్, పకడ్బందీ చట్టపరమైన చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.ఎదుటివారి దూకుడుకు అడ్డుకట్ట వేయడంలో ప్రస్తుత వ్యూహాత్మక లోపాలను సరిదిద్దకపోతే, అది రాబోయే కాలంలో పార్టీకి మరింత నష్టం చేకూర్చే ప్రమాదం ఉంది. ఏది ఏమైనప్పటికీ, చట్టపరమైన చిక్కులను అధిగమించి బీఆర్ఎస్ దూకుడును కట్టడి చేయడం కాంగ్రెస్ సర్కార్‌కు ప్రస్తుతం పెద్ద సవాల్‌గా మారింది.

'కాంగ్రెస్ దొంగ హామీలకు మూడేళ్లు'
దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ: కాంగ్రెస్ దొంగ హామీలకు నేటితో మూడేళ్లు అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

2023న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమాన మనిఅందులో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో తెలంగాణ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి నేటికీ ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. 62 ప్రధాన అంశాలతో 42 పేజీల్లో రూపొందించిన 'అభయహస్తం' మేనిఫెస్టోలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు కమిషన్ ఏర్పాటు వంటి ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. కానీ వాటిలో అనేక హామీలు నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని విమర్శించారు. గొప్పగా ప్రచారం చేసుకున్న అభయహస్తం నేడు శూన్యహస్తంగా మారిందని ఎద్దేవా చేశారు.

పవిత్ర మత గ్రంథాల సాక్షిగా మాటతప్పిన కాంగ్రెస్: ఓట్లు వేసిన ప్రజలను మాత్రమే కాకుండా, పవిత్ర గ్రంథాలను సాక్షిగా పెట్టుకుని ఇచ్చిన మాటను సైతం నిలబెట్టుకోలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. తొలి క్యాబినెట్ సమావేశంలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటివరకు జరిగిన 38 క్యాబినెట్ సమావేశాల్లో ఆ హామీని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. గాంధీభవన్ సాక్షిగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోయారో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తమ్ముళ్లలో నైరాశ్యం



తిరుపతి, , ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత టీడీపీ కార్యకర్తల్లో మునుపటి ఉత్సాహం కనిపించడం లేదు. ఈ ఎన్నికలపై టీడీపీ క్యాడర్, నేతలు చాలా ఆశలు పెట్టుకున్నారు. తాము ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో పడిన కష్టానికి, శ్రమకు ఫలితం లభిస్తుందని ఎక్కువ మంది ఆశించారు. కానీ అనేక కారణాలతో కొందరికే ఈ అవకాశం దక్కింది. కూటమిలో ఉండటం వల్ల మిత్ర పక్షాలకు కేటాయింపుతో పాటు కొన్ని చోట్ల సామాజికవర్గాల సమీకరణాల నేపథ్యంలో కష్టపడిన వారికి పదవులు లభించలేదు. కూటమిలో పోటీ చేసి విజయం సాధిద్దామని భావించిన వారికి నిరాశ ఎదురయింది. దీంతో తాము కష్టపడినా పార్టీలో ఇక ఎప్పటికీ గుర్తింపు రాదన్న నైరాశ్యం ఎక్కువ మందిలో కనిపిస్తుంది. గత ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రాణాలకు తెగించి పోరాడిన తమకు కనీస గుర్తింపు లభించలేదన్న ఆవేదన వారిలో ?న్నట్లు అనేక నియోజకవర్గాల్లో కనిపిస్తుంది.మ్యాప్‌లు చూడండికొంత ఉత్సాహం కనిపించినా... రాష్ట్రవ్యాప్తంగా కూటమి సాధించిన భారీ విజయం శ్రేణుల్లో కొంత ఉత్సాహాన్ని నింపగా, మరోవైపు సీట్ల సర్దుబాటు, రెబల్స్‌పై వేటు వంటి అంశాల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతోంది. అలాగే మంత్రులు, స్థానిక నేతలు, ఎమ్మెల్యేలే కారణమని కొందరు భావిస్తూ వారిని వ్యతిరేకిస్తూ సామాజికమాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వని నేతల పేర్లను నేరుగా పార్టీ నాయకత్వానికే తెలియజేస్తున్నామని వారు చెబుతున్నారు. మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి 58.9 శాతం ఓట్లతో ఘనవిజయం సాధించింది.గతంలో వైఎస్సార్సీపీకి బలమైన వట్టు ఉన్న రాయలసీమలోని చిత్తూరు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల్లో టీడీపీ క్షేత్రస్థాయిలో తన బలాన్ని గణనీయంగా పెంచుకుంది. అయినా అప్పటికప్పుడు పార్టీలోకి వచ్చిన వారికి కండువా కప్పి వారికి సీట్లు కేటాయించడాన్ని కొందరు తప్పుపడుతున్నారు. అదేమంటే సామాజిక కోణమని, ఆర్థికంగా బలవంతులని చెప్పి తమను నచ్చ చెప్పే ప్రయత్నం చేస్తున్నారని, ఇక జెండా మోసి తమ భుజాల బరువు ఎందుకని కొందరయితే నేరుగా తాము పార్టీకి రాజీనామాలు చేస్తున్నట్లు నెట్టింట పోస్టులు పెడుతున్నారు.. పొత్తులో భాగంగా టీడీపీకి బలమైన పట్టు ఉన్న కొన్ని స్థానాలను జనసేన, బీజేపీలకు కేటాయించడం స్థానిక క్యాడర్‌లో అసంతృప్తికి కారణమైంది. కనీసం 27 జెడ్పీటీసీ స్థానాల్లో క్రాస్ ఓటింగ్, రెబల్ అభ్యర్థులు మరియు టికెట్ల కేటాయింపు విభేదాలు కూటమిపై ప్రభావం చూపాయి. పార్టీ ఆదేశాలను ధిక్కరించి పోటీ చేసిన 11 మందికి పైగా రెబల్ నేతలను అధిష్టానం సస్పెండ్ చేసింది. అధికారంలోకి వచ్చాక కష్టపడిన కార్యకర్తలకు పదవులు దక్కడం లేదని, గంగాధర నెల్లూరు వంటి నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేల ఏకపక్ష నిర్ణయాల వల్లే ఓటమి ఎదురైందని క్యాడర్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఓటమి పాలైన చోట్ల లోపాలను సరిదిద్దుకుంటామని చంద్రబాబు స్పష్టం చేయగా, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నేతలపై కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు.మొత్తంమీద, ఎన్నికల ఫలితాలు పార్టీ శ్రేణుల్లో అధికారం పట్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచినప్పటికీ, పొత్తు ధర్మం పేరుతో స్థానిక స్థాయిలో అవకాశాలు కోల్పోతున్నామనే భావన కొంతమంది నేతలు, కార్యకర్తల్లో అసంతృప్తికి కారణమవుతోంది.

టాటా గ్రూప్‌లో ఒకవైపు ఆధిపత్య పోరు



ముంబై, , టాటా గ్రూప్‌లో గత కొంత కాలంగా వివాదాలకు కేంద్రంగా నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇక్కడ ఇప్పటికే ఒకవైపు టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్, అందులో మెజార్టీ వాటా ఉన్న టాటా ట్రస్ట్స్ మధ్య ఆధిపత్య పోరు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే నాయకత్వ సంక్షోభం నెలకొంది. ఈ గొడవల మధ్య టాటా సన్స్ లిస్టింగ్ ఇష్యూ ఉంది. టాటా సన్స్‌ను నిబంధనల ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ చేయాలని ఆర్బీఐ ఎప్పటినుంచో చెబుతున్నా దానిని పక్కనబెట్టి అనవసర వివాదాల్లో చిక్కుకుంటోంది. ఈ నేపథ్యంలోనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి లిస్టింగ్ విషయమై టాటా సన్స్‌ను హెచ్చరించింది. ఈ మేరకు టాటా సన్స్ సీఎఫ్ఓ (చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్) లేఖ రాసింది. ఇక్కడ అప్పర్ లేయర్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీస్ (ఔఈఅ- ఙఒ) మార్గదర్శకాల్ని కచ్చితంగా పాటించాల్సిందేనని, లిస్టింగ్ కూడా ఇందులోకే వస్తుందని స్పష్టం చేసింది.ఇక్కడ నిబంధనలు, నియంత్రణా మార్గదర్శకాలకు సంబంధించి టాటా సన్స్ అక్టోబర్ 6న ఆర్బీఐని స్పందన కోరింది. ఈ నేపథ్యంలో తాజాగా నవంబర్ 16న ఆర్బీఐ నుంచి రెస్పాన్స్ అందుకుంది. ఔఈఅ- ఙఒ కింద వర్తించే నిబంధనలు, మార్గదర్శకాలు అన్నీ పాటించాలని ఆర్బీఐ సూచించింది. దీని ప్రకారం టాటా సన్స్ కచ్చితంగా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ కావాల్సిందేనని తేల్చిచెప్పింది. నవంబర్ 26న టాటా సన్స్ బోర్డు కీలక సమావేశం నిర్వహిస్తున్న తరుణంలో దానికి 10 రోజుల ముందుగా ఆర్బీఐ నుంచి లేఖ రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.వాస్తవానికి టాటా సన్స్ లిస్టింగ్‌కు సంబంధించి ఆర్బీఐ 2022, సెప్టెంబర్ 30న తొలిసారి ఆదేశాలు జారీ చేసింది. అప్పర్ లేయర్ జాబితాలో చేరిన కారణంగా లిస్టింగ్ కావాలని టాటా సన్స్ సహా మరికొన్ని కంపెనీలను ఆదేశించింది. అప్పుడు సుమారు 16 కంపెనీలను ఆర్బీఐ ఈ జాబితాలో చేర్చగా 14 కంపెనీలు విలీనం లేదా ఐపీఓల ద్వారా మార్కెట్లో లిస్ట్ అవ్వగా, సంఘ్వీ ఫైనాన్స్ పబ్లిక్ ఫండ్స్ తీసుకోకపోవడం వల్ల ఈ జాబితా నుంచి బయటికి వచ్చింది. ఇక ప్రస్తుతానికి టాటా సన్స్ ఒక్కటే మిగిలి ఉంది.ఆర్బీఐ ఈ జాబితాలో చేర్చినప్పటి నుంచి మూడేళ్లలోగా ఏ కంపెనీ అయినా లిస్టింగ్ కావాలి. దీనికి గడువు 2025 సెప్టెంబర్ 30 గానే ఉంది. కానీ ఇప్పటికే నాలుగేళ్లు దాటిపోయింది. ఈ క్రమంలోనే లిస్టింగ్ నుంచి తప్పించుకోవడానికి టాటా సన్స్ ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తోంది. తమ కోర్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ లైసెన్స్ కూడా తిరిగిస్తామని దరఖాస్తు చేసుకుంది. దీనిని ఆర్బీఐ తిరస్కరించింది. ఇక్కడ బోర్డు లిస్టింగ్‌కు సుముఖంగానే ఉన్నట్లు తెలుస్తున్నా, టాటా ట్రస్ట్స్ అధినేత నోయల్ టాటా దీనిని వ్యతిరేకిస్తున్నారు. టాటా సన్స్ లిస్టింగ్ అయితే గ్రూప్ వ్యాపార విలువలు దెబ్బతింటాయని, 30-40 వేల మంది వాటాదారులు చేరితే ఒత్తిడి ఉంటుందని చెబుతున్నారు. భవిష్యత్తులో లాభాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చే అవకాశం రావొచ్చని, సేవా కార్యక్రమాలు పక్కదారి పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆర్బీఐ లేఖ నేపథ్యంలో మరి ఇప్పుడు టాటా సన్స్ లిస్టింగ్‌కు సంబంధించి ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచి చూడాలి.

మూడు అగ్రనేతల భేటీ




ముంబై, ,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ , రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ గురువారం భేటీ కాబోతున్నారు. వచ్చే వారం జరగనున్న ఆసియా-పసిఫిక్ ఎకనమిక్ సమ్మిట్ సందర్భంగా ఈ ముగ్గురు ప్రపంచ నేతలు కలిసి చర్చలు జరపబోతున్నారు. చైనా టెక్ హబ్‌గా పేరొందిన షెంజెన్ నగరం దీనికి వేదిక కానుంది. ముగ్గురు అగ్రనేతలు కలవడం అనేది అరుదైన ఘట్టమే అయినప్పటికీ.. ఈ చర్చల వల్ల వచ్చే ఫలితం మాత్రం పెద్దగా ఉండకపోవచ్చనే అంచనాలు ఉన్నాయి.గత ఏడాది అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం జరిగింది. అమెరికా సుంకాలు విధించగా.. చైనా కూడా ప్రతీకార సుంకాలు విధించింది. ఈ పరిస్థితుల్లో ట్రంప్ అమెరికా పర్యటనకు వెళ్లగా.. ఈ విభేదాలను పక్కనబెట్టి ఆయనకు జిన్‌పింగ్ సాదర స్వాగతం పలికారు. ట్రంప్ ఇప్పుడు మరోసారి చైనా పర్యటనకు వెళ్తున్నారు.అమెరికా, రష్యా మధ్య అణ్వాయుధ ఒప్పందం 'న్యూ స్టార్ట్' ఫిబ్రవరిలో ముగిసింది. ఈ ఒప్పందాన్ని మరో రెండేళ్లు పొడిగించాలని పుతిన్ కోరినప్పటికీ.. ట్రంప్ తిరస్కరించారు. దానికి బదులుగా చైనాను కూడా కలుపుకొని మరో కొత్త, మెరుగైన ఒప్పందాన్ని చేసుకుందామని ఆయన ప్రతిపాదించారు.అయితే అమెరికా, రష్యాల వద్ద చెరో 5 వేలకుపైగా అణ్వాస్త్రాలు ఉన్నాయి. చైనా దగ్గర 600 అణ్వాయుధాలు మాత్రమే ఉన్నాయి. అమెరికా, రష్యాతో పోలిస్తే తమ దగ్గర ఉన్న అణ్వాయుధాలు తక్కువ కావడంతో.. ఈ రెండు దేశాలతో అణు ఒప్పందం చేసుకోవడం పట్ల చైనా ఆసక్తి చూపడం లేదు.పుతిన్, జిన్‌పింగ్ మధ్య బలమైన స్నేహ సంబంధాలు ఉన్నాయి. 2013లో జిన్‌పింగ్ చైనా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వీరిద్దరూ ఇప్పటి వరకు 40 సార్లకుపైగా కలుసుకున్నారు. చైనా, రష్యా మధ్య బలమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. మరోవైపు ట్రంప్, జిన్‌పింగ్ సైతం ఏడు సందర్భాల్లో భేటీ అయ్యారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జిన్‌పింగ్ వాషింగ్టన్ పర్యటనకు వెళ్లారు.డొనాల్డ్ ట్రంప్ ఇటీవల రష్యాతో డీజిల్ కొనుగోలు కోసం ఒప్పందం చేసుకున్నారు. మాస్కోపై ఆంక్షలు ఎత్తివేసిన ట్రంప్.. భారీగా ఇంధనం ఎగుమతి చేయడానికి రష్యాకు అవకాశం ఇచ్చారు. రష్యా ఆయిల్ రిఫైనరీలపై ఉక్రెయిన్ దాడులు చేస్తుండటంతోనే ఇంధన ధరలు పెరుగుతున్నాయని ట్రంప్ ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్ భేటీ అవుతుండటంతో.. తమ ప్రమేయం లేకుండానే ఉక్రెయిన్ ఒప్పందం గురించి చర్చ జరిగే అవకాశం ఉందని ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళన చెందుతున్నారు.పసిఫిక్ మహా సముద్రం తీర ప్రాంత దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం, పెట్టుబడులను ప్రోత్సహించడం, ప్రాంతీయ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార కూటమి 1989లో ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాలో ఏర్పాటైంది. ఆస్ట్రేలియా, బ్రూనై, ఇండోనేసియా, న్యూజిలాండ్, జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, మలేసియా, థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్‌తోపాటు అమెరికా, కెనడా దేశాలు ఈ కూటమిలో వ్యవస్థాపక సభ్య దేశాలుగా ఉన్నాయి. 1991 నుంచి 1998 మధ్య చైనా, తైవాన్, హాంగ్‌కాంగ్, మెక్సికో, రష్యా, చిలీ, పెరూ, పాపువా న్యూ గినియా, వియత్నాం చేరడంతో సభ్య ఆర్థిక వ్యవస్థల సంఖ్య 21కి చేరింది.ంఖఇఅలో భారత్ సభ్యదేశం కాదు. ఈ కూటమిలో చేరేందుకు 1991లోనే భారత్ దరఖాస్తు చేసుకుంది. కానీ భారత్ హిందూ మహా సముద్ర ప్రాంత దేశమని, పసిఫిక్ మహాసముద్ర తీర ప్రాంత దేశం కాదనే సాకుతో చేర్చుకోలేదు. దీంతో ఈ కూటమి సమావేశాలకు అథిగా ఆహ్వానిస్తే తప్పితే భారత్ హాజరు కావడం లేదు. 2014లో ప్రత్యేక అతిథిగా ఈ సమావేశానికి హాజరు కావాలని జిన్‌పింగ్ తొలిసారిగా ఆహ్వానించారు. అయితే ప్రధాని మోదీ హాజరు కాలేదు. 2023లో అమెరికా ఆతిథ్యం ఇచ్చిన సదస్సుకు కూడా భారత్‌కు ఆహ్వానం అందింది. ఆ సదస్సులో మోదీకి బదులుగా వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ హాజరయ్యారు. సమావేశాలు 2026 నవంబర్ 16-18 తేదీల మధ్య చైనాలో జరుగుతుండగా.. ప్రధాని మోదీ దాదాపు అదే సమయంలో పిలిప్పిన్స్ రాజధాని మనీలాలో జరగనున్న ఏసియాన్-ఇండియా సదస్సుతోపాటు ఈస్ట్ ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. యాక్ట్ ఈస్ట్ విధానంలో భాగంగా ఈ సదస్సులకు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ట్రంప్-జిన్‌పింగ్-పుతిన్ భేటీ కాబోతున్న షెన్‌జెన్, ఆసియాన్ సదస్సు జరగనున్న మనీలా నగరాల మధ్య దూరం 1200 కి.మీ. లోపే కావడం గమనార్హం.

అందుబాటులోకి ఎలక్ట్రిక్ మెట్రో బస్సులు



విశాఖపట్టణం, , విశాఖపట్నం సిటీలో 30 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభమయ్యాయి. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఎలక్ట్రిక్ మెట్రో బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. మొదటి విడతలో భాగంగా గాజువాక ఆర్టీసీ డిపోలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కలిసి ఈ అత్యాధునిక ఈవీ బస్సులకు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఎలాంటి కాలుష్యం లేకుండా కూల్‌గా ఉండే ఈ ఎలక్ట్రిక్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించ వచ్చు.విశాఖ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతోంది. కాలుష్యానికి చెక్ పెడుతూ, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం విశాఖ సిటీలో కొత్తగా 30 ఎలక్ట్రిక్ మెట్రో బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. మొదటి విడతలో భాగంగా గాజువాక ఆర్టీసీ డిపోలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కలిసి ఈ అత్యాధునిక ఈవీ బస్సులకు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.ఎలాంటి కాలుష్యం లేకుండా కూల్‌గా ఉండే ఈ ఎలక్ట్రిక్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించ వచ్చు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలకు ఈ బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణ సదుపాయం వర్తిస్తుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలియజేశారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్లుగా ఈ ఆధునికీకరణ చేపట్టినట్టు ఆయన తెలిపారు.ఈ ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణికుల భద్రతకు, సౌకర్యాలకు పెద్ద పీట వేశామని ఆర్టీసీ జేఎండీ శివప్రసాద్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంధన ఖర్చుల తగ్గింపుతో పాటు పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, రాబోయే రోజుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అధునాతన ఫీచర్లతో కూడిన ఈవీ బస్సులను విశాఖకు తీసుకువస్తామని ఆయన తెలిపారు.ప్రస్తుతం 30 బస్సులను లాంఛ్ చేశారు. వీటిని గాజువాక డిపో నుంచి ప్రారంభించిన నేపథ్యంలో... సిటీలోని అత్యంత రద్దీ, ప్రధాన మార్గాల్లో వీటిని నడిపే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా గాజువాక నుంచి ఎన్ఏడీ, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా ఐటీ హబ్ ఉన్న మధురవాడ, రుషికొండ ప్రాంతాలకు నడిపే చాన్స్ ఉంది. ఈ మార్గాల్లో నడిపితే ఐటీ ఉద్యోగులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.అలాగే విశాఖ పట్నం అందాలను ఆస్వాదించే పర్యాటకుల కోసం పాత పోస్టాఫీసు, కాంప్లెక్స్ నుంచి ఆర్కే బీచ్, భీమిలి తీరప్రాంత మార్గంలో కొన్ని బస్సులను కేటాయించవచ్చు.ఇక గాజువాక నుంచి పెందుర్తికి, అలాగే కూర్మన్నపాలెం లేదా అనకాపల్లి నుంచి విశాఖ రైల్వే స్టేషన్ లేదా కాంప్లెక్స్‌కు ఈ మెట్రో సర్వీసులను నడిపే అవకాశం ఎక్కువగా ఉంది.

అందుబాటులోకి తిరుమలలోని ఎస్వీ మ్యూజియం



తిరుమల, నవంబరు17, తిరుమలలో ఎట్టకేలకు దాదాపు ఏడేళ్ల తర్వాత తిరుమలలోని ఎస్వీ మ్యూజియం తిరిగి భక్తుల సందర్శనకు అనుమతిస్తున్నారు. ఆధునికీకరణ పేరుతో మూతబడిన ఈ మ్యూజియం నేటి నుంచి అందుబాటులోకి వస్తోంది. ఈ నెల 15 వరకు ట్రయల్ రన్ నిర్వహించారు.. నేటి నుంచి భక్తులకు అనుమతి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మ్యూజియంలోకి అనుమతిస్తారు. మ్యూజియంలోకి ప్రవేశ రుసుమును రూ.50గా ఫిక్స్ చేశారు.కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రం ఆధ్యాత్మికతకు మాత్రమే కాదు.. అద్భుతమైన చరిత్రకు, అపురూపమైన శిల్పకళా సంపదకు, సనాతన ధర్మ వైభవానికి కూడా నిలయం. తరతరాలుగా భక్తులు ఆరాధిస్తున్న శ్రీవారి దివ్యక్షేత్ర విశిష్టతను, వేల సంవత్సరాల చారిత్రక వారసత్వాన్ని, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను ఒకే చోట ఆవిష్కరించే అద్భుత వేదికగా తిరుమలలో నూతనంగా ఆధునీకరించిన శ్రీ వేంకటేశ్వర మ్యూజియం రూపుదిద్దుకుంది. కొండపై నూతనంగా ఆధునీకరించిన శ్రీ వేంకటేశ్వర మ్యూజియం సందర్శనకు భక్తుల్ని నేటి నుంచి అనుమతిస్తున్నారు. నవంబర్ 15వ తేదీ వరకు ట్రయల్ రన్ పూర్తి చేసి.. నేటి నుంచి భక్తుల్ని సందర్శనకు అనుమతిస్తున్నారు. ఈ మేరకు మ్యూజియం ప్రవేశ రుసుమును రూ.50గా నిర్ణయించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భక్తులు మ్యూజియంను సందర్శించవచ్చు. సాయంత్రం 4 గంటల వరకు టికెట్లు కేటాయిస్తారు.ఒకవైపు భక్తి భావాన్ని పెంపొందిస్తూ.. మరోవైపు చరిత్రను కళ్లకు కడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విశ్వ రహస్యాలను పరిచయం చేస్తూ రూపొందించిన ఈ మ్యూజియం నిజంగా ఒక కలియుగ బ్రహ్మాండం అంటున్నారు. తిరుమలలో సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు అంతస్తులుగా ఎస్వీ మ్యూజియాన్ని ఆధునీకరించారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సాంకేతిక సహకారంతో రూపొందించిన ఈ మ్యూజియంలో 14 ప్రత్యేక గ్యాలరీలు ఉన్నాయి. సుమారు 8,000కు పైగా పురాతన కళాఖండాలు, చారిత్రక వస్తువులు, శిల్పాలు, అరుదైన సంపదతో పాటు డిజిటల్ ప్రదర్శనలు సందర్శకులకు కనువిందు చేయనున్నాయి.ప్రతి గ్యాలరీ ఒక ప్రత్యేక అంశాన్ని ప్రతిబింబించేలా రూపొందించడం ఈ మ్యూజియం ప్రత్యేకత. శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్యరూపం, ఆలయ చరిత్ర, భారతీయ శిల్పకళ, దేవాలయ నిర్మాణ వైభవం, సంగీతం, నృత్యం, పూజా సంప్రదాయాలు, పురాతన ఆయుధాలు ఇలా విభిన్న అంశాలు ఇక్కడ కొలువుదీరాయి. భారతీయ సంస్కృతిలో శిల్పకళకు ప్రత్యేక స్థానం ఉంది. రాతి శిల్పాలు, కాంస్య విగ్రహాలు ఆనాటి కళాకారుల నైపుణ్యానికి, భక్తి భావానికి ప్రతీకలు. మ్యూజియంలోని స్టోన్ స్కల్ప్చర్, బ్రాంజ్ స్కల్ప్చర్ గ్యాలరీలు ఈ కళా వైభవాన్ని సందర్శకులకు పరిచయం చేస్తాయి. దేవాలయ నిర్మాణ శైలి, శిల్పాల వెనుక ఉన్న ఆధ్యాత్మిక భావనలు, శతాబ్దాల నాటి కళా సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం ఇక్కడ లభిస్తుంది. తిరుమల ఆలయ నిర్మాణ చరిత్ర, దాని పరిణామ క్రమం, దాతలు అందించిన కానుకలు, పూజా విధానాలకు సంబంధించిన అంశాలు భక్తులకు విశేష ఆసక్తిని కలిగిస్తాయితెలుగు పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు రచించిన వేలాది సంకీర్తనలు శ్రీవారి భక్తి వైభవాన్ని ప్రపంచానికి చాటాయి. అన్నమయ్య, నాణేల చరిత్రకు సంబంధించిన గ్యాలరీతో పాటు సంప్రదాయ సంగీత వాయిద్యాల ప్రదర్శన కూడా మ్యూజియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. భారతీయ సంగీతం, నృత్యం, శిల్పకళల సమ్మేళనాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు మన కళా వారసత్వాన్ని కొత్త తరాలకు పరిచయం చేస్తాయి. ఈ మ్యూజియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నది బ్రహ్మాండం గ్యాలరీ. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రూపొందించిన ఈ గ్యాలరీలో విశ్వం, సృష్టి రహస్యాలు, బ్రహ్మాండ విస్తృతి వంటి అంశాలను వినూత్నంగా ఆవిష్కరించనున్నారు.హోలోగ్రాఫిక్ ప్రదర్శనలు, 360 డిగ్రీల సౌండ్ అనుభూతి, డిజిటల్ విజువల్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సందర్శకులకు సరికొత్త అనుభవాన్ని అందించనుంది. సాధారణంగా పుస్తకాల్లో చదివే విశ్వ సంబంధిత అంశాలను దృశ్యానుభూతి ద్వారా తెలుసుకునే అవకాశం కల్పించడం ఈ గ్యాలరీ ప్రత్యేకత. గత వైభవాన్ని భద్రపరచడమే కాకుండా, దానిని భావితరాలకు అర్థమయ్యే రీతిలో అందించడమే ఆధునిక మ్యూజియంల లక్ష్యం. ఈ దిశగా ఎస్వీ మ్యూజియంలో సంప్రదాయ కళాఖండాలతో పాటు డిజిటల్ ఆర్ట్రిక్స్, ఆధునిక ప్రదర్శన సాంకేతికతకు ప్రాధాన్యం కల్పించారు. భక్తులు కేవలం ప్రదర్శన వస్తువులను చూడటమే కాకుండా వాటి వెనుక ఉన్న చరిత్ర, విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను తెలుసుకునేలా ఈ మ్యూజియాన్ని తీర్చిదిద్దారు.నేటి తరానికి తిరుమల చరిత్రను పరిచయం చేయడంతో పాటు భావితరాలకు అపురూపమైన వారసత్వ సంపదను అందించడం ఈ మ్యూజియం ప్రధాన ఉద్దేశం. ముఖ్యంగా విద్యార్థులు, పరిశోధకులు, చరిత్రకారులు, కళాభిమానులకు ఇది ఒక విజ్ఞాన భాండాగారంగా ఉపయోగపడనుంది. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు తిరుమల క్షేత్ర చరిత్ర, ఆలయ సంప్రదాయాలు, శిల్పకళా వైభవం, సనాతన సంస్కృతిని మరింత లోతుగా తెలుసుకునేందుకు ఈ మ్యూజియం చక్కని అవకాశాన్ని కల్పించనుంది. తిరుమల క్షేత్ర పవిత్రతను, చారిత్రక సంపదను పరిరక్షిస్తూ భక్తులకు మరింత సమగ్ర అనుభూతిని అందించాలనే లక్ష్యంతో టీటీడీ ఈ మ్యూజియాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆధునీకరించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 2026 సెప్టెంబర్ 16న నూతన మ్యూజియం ప్రారంభమైంది.భక్తి, చరిత్ర, కళ, సంస్కృతి, విజ్ఞానం, సాంకేతికత.. ఇలా ఎన్నో విశిష్టతల సమాహారంగా రూపుదిద్దుకున్న ఎస్వీ మ్యూజియం తిరుమల క్షేత్రానికి మరో ఆధ్యాత్మిక ఆకర్షణగా నిలవనుంది. శ్రీవారి దర్శనం భక్తులకు ఆధ్యాత్మిక పరవశాన్ని అందిస్తే.. ఈ మ్యూజియం ఆ దివ్యక్షేత్రం వెనుక ఉన్న అపారమైన చరిత్రను, సంస్కృతిని, బ్రహ్మాండమైన వైభవాన్ని పరిచయం చేయనుంది. ఇది కేవలం ఒక మ్యూజియం కాదు.. కలియుగ దైవం కొలువైన దివ్యక్షేత్ర చరిత్రను, భారతీయ సనాతన సంస్కృతిని, విశ్వ వైభవాన్ని ఒకే చోట ఆవిష్కరించే కలియుగ బ్రహ్మాండం.

19 80 మంది ఇంచార్జులపై జగన్ వేటు

కడప, నవంబరు17, ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత ప్రక్షాళన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్రంలోని సుమారు 80 నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌ల పనితీరు ఆశించిన స్థాయిలో లేదంటూ అధిష్టానానికి నివేదికలు అందాయి. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం పార్టీ కీలక నేతలతో అత్యవసరంగా సమావేశం కానున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను నడిపించడంలోనూ, కూటమి ప్రభుత్వంపై పోరాటాలు చేయడంలోనూ పలువురు ఇన్‌ఛార్జ్‌లు పూర్తిగా నిస్తేజంగా వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.పనితీరు సరిగా లేని వారిని పక్కన పెట్టి, వారి స్థానంలో కొత్త ఇన్‌ఛార్జ్‌లను నియమించే అంశంపై భేటీలో కీలక చర్చ జరిగే అవకాశం ఉంది.అయితే, ఇన్‌ఛార్జ్‌ల మార్పు అనేది పైకి కనిపించినంత సులభం కాదని రాజకీయ విశ్లేషకులు , పార్టీ అంతర్గత వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రస్తుత ప్రతిపక్ష పరిస్థితుల్లో నియోజకవర్గ బాధ్యతలు తీసుకుని, పార్టీ కార్యక్రమాల కోసం సొంతంగా ఆర్థిక భారం భరించే నాయకులను వెతకడం అధిష్టానానికి పెద్ద సవాలుగా మారింది. ఎంతో కష్టం మీద అక్కడక్కడా ఆర్థికంగా బలమైన నేతలను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించినప్పటికీ, ఇప్పుడు వారిపై వేటు వేస్తే ఆయా నియోజకవర్గాల్లో బాధ్యతలు తీసుకునేందుకు మరొకరు ముందుకు రావడం కష్టమన్న ఆందోళన పార్టీ పెద్దల్లో నెలకొంది.కొంతమంది నియోజకవర్గ ఇన్‌ఛార్జ్

గిగ్ వర్కర్ల పై కాంగ్రెస్ ప్రేమ....

హైదరాబాద్: హైదరాబాద్ మాదాపూర్‌లోని జయభేరి గ్రౌండ్స్ వేదికగా జరిగిన గిగ్ వర్కర్ల సమ్మేళనంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి గిగ్ , ప్లాట్‌ఫామ్ కార్మికులపై వరాల జల్లు కురిపించారు. గిగ్ వర్కర్లకు రూ. 5 లక్షల ప్రమాద బీమా, రూ. 10 లక్షల ఆరోగ్య బీమా, వై-ఫై సౌకర్యంతో కూడిన విశ్రాంతి కేంద్రాలు కల్పిస్తామని, వారి కుటుంబాల విద్య, వైద్య బాధ్యతలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. అయితే, రాహుల్ గాంధీ చేసిన ఈ భారీ ప్రకటనలు గత ఎన్నికల ప్రచారంలోనూ చేశారు. మరి మూడేళ్లుగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో గిగ్ వర్కర్లకు వాస్తవంగా అందిన ప్రయోజనాలేమిటన్న ప్రశ్న ఇప్పుడు బలంగా తెరపైకి వస్తోంది.తెలంగాణ విషయానికొస్తే, డిసెంబర్ 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం కేవలం కాగితాలు, వాయిదాలకే పరిమితమైందన్న విమర్శలు బలంగా ఉన్నాయి. ఎన్నికల ముందు అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం జరిగింది. కనీసం కార్మిక శాఖకు పూర్తిస్థాయి మంత్రిని నియమించడానికే ఏడాదిన్నర సమయం పట్టింది. ని విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. ఏప్రిల్ 2026లో గవర్నర్ ఆమోదం పొందిన తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్ల చట్టం జూన్ 2న లాంఛనంగా ప్రారంభమైనప్పటికీ, విధివిధానాలు ఖరారు కాకపోవడంతో ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కార్మికులకు అందలేదు. రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన కోసమే హడావుడిగా నిబంధనలు విడుదల చేశారే తప్ప, గత మూడేళ్లలో ప్రమాదాలకు గురైన వందలాది మంది డెలివరీ బాయ్స్ కుటుంబాలకు ప్రభుత్వపరంగా అందిన భరోసా శూన్యం.మరోవైపు, 2023 మే నెలలో అధికారంలోకి వచ్చిన కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. బెంగళూరు వంటి ఐటీ నగరంలో లక్షలాది మంది గిగ్ వర్కర్లు పనిచేస్తున్నప్పటికీ, అక్కడ చట్టం తీసుకురావడానికి ప్రభుత్వానికి రెండేళ్లకు పైగా సమయం పట్టింది. ఆగస్టు 2025లో కర్ణాటక ప్లాట్‌ఫామ్ బేస్డ్ గిగ్ వర్కర్స్ బిల్లు ను



ఆమోదించి, ఫిబ్రవరి 2026లో అగ్రిగేటర్ కంపెనీల నుంచి 1% నుంచి 5% వరకు సంక్షేమ రుసుము వసూలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసినా, క్షేత్రస్థాయిలో దాని అమలు నత్తనడకన సాగుతోంది. సంక్షేమ రుసుము వసూలు కోసం ఉద్దేశించిన పేమెంట్ అండ్ వెల్ఫేర్ ఫీ వెరిఫికేషన్ సిస్టమ్ పోర్టల్ ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. కంపెనీలు స్వచ్ఛందంగా లెక్కలు చూపి డబ్బులు జమ చేయాలనే నిబంధన పెట్టడంతో, అగ్రిగేటర్ల నుంచి ఆశించిన స్థాయిలో నిధులు రాకపోవడం, కార్మికుల యూనిక్ ఐడీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మందకొడిగా సాగడం విమర్శలకు తావిస్తోంది.రెండు రాష్ట్రాల కాంగ్రెస్ ప్రభుత్వాల తీరుపై గిగ్ వర్కర్లలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆరు గ్యారంటీల అమలులోనే తడబడుతున్న తెలంగాణ ప్రభుత్వం, ఇప్పుడు గిగ్ వర్కర్ల కుటుంబాల విద్య, వైద్య బాధ్యతలను కూడా తీసుకుంటామని రాహుల్ గాంధీతో కొత్త హామీలు ఇప్పించడం కేవలం రాజకీయ ప్రచార ఆర్భాటం మాత్రమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ప్రతిపక్ష నేతలు అంటున్నారు. అటు కర్ణాటకలోనూ, ఇటు తెలంగాణలోనూ అగ్రిగేటర్ కంపెనీల ఏకపక్ష ఐడీ బ్లాకింగ్‌లు , తక్కువ డెలివరీ ఛార్జీలు, కనీస వేతనాలపై ప్రభుత్వాలకు ఏమాత్రం నియంత్రణ లేకుండా పోయిందని, చట్టాలు చేసినా కంపెనీల ఒత్తిడికి ప్రభుత్వాలు తలొగ్గుతున్నాయని గిగ్ వర్కర్లు వాపోతున్నారు.

25 అండర్ గ్రౌండ్ లోకి హఫీజ్ సయీద్, మసూద్ అజార్

ముంబై, ,భారత్‌పై ఉగ్రదాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు కీలక ఉగ్రవాద నేతలు హఫీజ్ సయీద్, మసూద్ అజార్‌ల విషయంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకున్నట్లు సమాచారం. భారత దాడుల భయం, భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ వారిద్దరినీ రహస్యంగా వేర్వేరు సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య వారిని ఉంచినట్లు తెలుస్తోంది.వివరాల్లోకి వెళ్తే.. లష్కరే తోయిబా అధినేత హఫీజ్ సయీద్‌ను లాహోర్‌లోని జోహర్ టౌన్ నుంచి రావల్పిండిలోని గారిసన్ గ్రౌండ్ ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. ఈ ప్రాంతం పాకిస్థాన్ సైనిక ప్రధాన కార్యాలయానికి సమీపంలో ఉండటం గమనార్హం. మరోవైపు జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్‌ను సింధ్ ప్రావిన్స్‌లోని నవాబ్‌షాలో ఉన్న రహస్య నివాసానికి తరలించినట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయఈ మార్పుల వెనుక ప్రధాన కారణం ఆపరేషన్ సింధూర్ ప్రభావమేనని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన దాడులతో ఉగ్ర సంస్థలకు భారీ నష్టం వాటిల్లింది. అంతేకాకుండా పాకిస్థాన్‌లో భారత్ వ్యతిరేక ఉగ్రవాదులు వరుసగా హతమవుతున్న నేపథ్యంలో ఐఎస్ఐ అప్రమత్తమైనట్లు సమాచారం. హఫీజ్ సయీద్ తన సంస్థ సభ్యులను నేరుగా కలవడం కూడా తగ్గించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆడియో సందేశాల ద్వారానే లష్కరే తోయిబా కార్యకర్తలతో మాట్లాడుతున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఆయన కదలికలపై ఆంక్షలు విధించడంతో పాటు భద్రతను మరింత పెంచినట్లు సమాచారం. పాకిస్థాన్ మాత్రం సయీద్ కోట్ లఖ్‌పత్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడని చెబుతుండగా, అతను సురక్షిత నివాసంలో ఉన్నాడని భారత నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.మరోవైపు మసూద్ అజార్‌కు చెందిన జైషే మహమ్మద్ సంస్థ కూడా తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. ఆపరేషన్ సింధూర్ సమయంలో బహవల్పూర్‌లోని ఆ సంస్థ ప్రధాన స్థావరం మర్కజ్‌పై దాడులు జరగడంతో కార్యకలాపాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అప్పటి నుంచి సంస్థను తిరిగి బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అజార్ సైతం తన అనుచరులతో ప్రత్యక్ష సంబంధాలను తగ్గించుకుని, కొద్దిమంది కీలక కమాండర్లతో మాత్రమే సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితి ఇప్పటికే హఫీజ్ సయీద్, మసూద్ అజార్‌లను అంతర్జాతీయ ఉగ్రవాదులుగా ప్రకటించింది. 26/11 ముంబై ఉగ్రదాడులతో పాటు పలు దాడుల కేసుల్లో సయీద్ భారత్‌కు వాంటెడ్‌గా ఉన్నాడు. పుల్వామా, పఠాన్‌కోట్, పార్లమెంట్ దాడులతో సంబంధాలున్నట్లు అజార్‌పై ఆరోపణలు ఉన్నాయి. అయితే వీరిద్దరినీ నిజంగానే కొత్త రహస్య స్థావరాలకు తరలించారా? ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు? అనే విషయాలపై అధికారిక ధృవీకరణ రావాల్సి ఉంది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఈ పరిణామాలు నిజమైతే, పాకిస్థాన్‌లో ఉగ్రవాద నేతల భద్రతపై పెరుగుతున్న ఆందోళనలకు ఇవి సంకేతాలుగా భావించవచ్చు.

పునర్విభజన బిల్లుకు ఎన్సీపీ మద్దతు

ముంబై, : పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన బిల్లు విషయంలో ఇండియా కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న ఎన్సీపీ శరద్ పవార్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే మద్దతు పలికారు. దేశవ్యాప్తంగా జనాభా ప్రాతిపదికన కాకుండా, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని రాష్ట్రాల్లో సమానంగా ఫ్లాట్ ఫార్ములాతో 50 శాతం లోక్‌సభ స్థానాలను పెంచే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తే తమ పార్టీ దానికి సానుకూలంగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన సొంత నియోజకవర్గమైన బారామతిని ఉదాహరణగా చూపుతూ?గతంలో 10?12 లక్షలుగా ఉన్న ఓటర్ల సంఖ్య నేడు 20?22 లక్షలకు పెరిగిందని, కేవలం రూ. 5 కోట్ల ఎంపీ నిధులతో ప్రతి గ్రామానికి న్యాయం చేయడం సాధ్యం కావడం లేదని, మెరుగైన పాలన కోసం నియోజకవర్గాల విభజన అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు.అయితే, సుప్రియా సూలే ప్రకటనపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ నుంచి భిన్నమైన స్పందన వ్యక్తమైంది. డీలిమిటేషన్‌కు మద్దతు ఇవ్వాలనుకుంటే అది వారి పార్టీ వ్యక్తిగత నిర్ణయం కావొచ్చు, కానీ అందులో ఇండియా కూటమి లేదా కాంగ్రెస్ పేరును ప్రస్తావించవద్దు అని కాంగ్రెస్ స్పందించింది. లోక్‌సభ సీట్ల సంఖ్యను పెంచకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల పరిధిలోనే పునర్విభజన జరగాలని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తున్నాయి. మరోవైపు, జులైలో కేంద్రం నిర్వహించిన సమావేశంలో సమానంగా 50 శాతం సీట్ల పెంపు ప్రతిపాదన చర్చకు వచ్చిందని, అయితే ఇప్పటివరకు అధికారికంగా బిల్లు ముసాయిదా ఏదీ తమకు అందలేదని, తుది నిర్ణయం తీసుకునే ముందు కూటమి భాగస్వాములతో చర్చిస్తామని సుప్రియా సూలే వివరణ ఇచ్చారు.ఎన్డీఏ కూటమికి ఈ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ఆమోదించుకోవడానికి మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు బీజేపీ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో సుప్రియా సూలే చేసిన ఈ వ్యాఖ్యలు ఎన్డీఏకు బలం చేకూర్చేలా ఉన్నాయి. ఇదే సమయంలో, రెండు ఎన్సీపీ వర్గాల విలీనంపై వస్తున్న ఊహాగానాలను ఆమె పూర్తిగా తోసిపుచ్చారు?తాము ఎన్డీఏలో చేరడం లేదని, విలీన చర్చలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నామని స్పష్టం చేశారు.

ఓటర్లకు ఈసీ భారీ ఊరట..

ఫామ్-6 దాఖలు చేస్తే కేసులు పెట్టరు

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో పేర్లు గల్లంతైన పాత ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) భారీ ఊరటనిచ్చింది. గతంలో ఓటర్లుగా నమోదై ఉండి, ముసాయిదా జాబితాలో పేరు కనిపించకపోవడంతో తిరిగి నమోదు కోసం ఫామ్ 6 దాఖలు చేసినంత మాత్రాన ఎలాంటి విచారణ ఉండదని సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. గతంలో ఓటర్లుగా నమోదైనవారు ఫామ్ 6 సమర్పిస్తే ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్ 31 కింద చర్యలు తీసుకుంటారనే ఆందోళనలు వ్యక్తమయ్యాయని ఈసీ తెలిపింది. అయితే, వారు మరే ఇతర లోక్‌సభ లేదా అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదు కాకూడదని, దరఖాస్తులోని ప్రకటన చట్టబద్ధంగా ఉండాలనే షరతు విధించింది. ఈ స్పష్టతను స్థానిక భాషల్లోనూ విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను కోరింది. సర్ కు గైర్హాజరు, వలస వెళ్లిన, మరణించిన, నకిలీ ఓటర్లుగా గుర్తించిన జాబితాలోని అర్హులను తిరిగి చేర్చాలని సుప్రీంకోర్టు చేసిన సూచననూ పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపింది. నవంబర్ 6న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఓటర్లు తమ నివాస ప్రాంతానికి సంబంధించిన ఈఆర్ వో, ఏఈఆర్ వో లేదా బీఎల్ వోకు



ఎన్యుమరేషన్ ఫామ్ సమర్పించవచ్చు. గతంలో ఫామ్ ఇవ్వకపోవడానికి గల కారణాన్ని అనుబంధం-బీలో పేర్కొనాలి. స్వయంగా లేదా కుటుంబ సభ్యుల ద్వారా దీనిని అందించవచ్చు. ఈసీఐనెట్ లో ఈ-సైన్‌తో ఆన్‌లైన్ సమర్పణకూ అవకాశం కల్పించింది. అదే సమయంలో డూప్లికేట్ నమోదులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఈసీ ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియ పారదర్శకతను కాపాడటం తమ రాజ్యాంగబద్ధ బాధ్యతని పేర్కొంది. ఎస్ఐఆర్ చట్టబద్ధమైన ప్రక్రియేనని, కమిషన్ ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని గతంలోనే సుప్రీంకోర్టుకు తెలిపింది. ఫామ్ 6 లో ఎలాంటి మార్పులు చేయలేదని కూడా స్పష్టం చేసింది.

కార్తిక మాసాన్ని హరిహర మాసం అని ఎందుకంటారు

-దీపారాధన నుంచి తులసీ పూజ వరకు ప్రతి ఆచారం వెనుక ఉన్న రహస్యం ఇదే

భారతీయ సనాతన ధర్మంలో ప్రతి మాసానికీ ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి పర్వదినానికీ ఒక పరమార్థం ఉంది. అయితే కొన్ని మాసాలుకేవలం పండుగలకే పరిమితం కాకుండా, మనిషి జీవన విధానాన్ని,ఆలోచనా సరళిని, ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ప్రభావితం చేస్తాయి.అలాంటి విశిష్టమైన మాసమే కార్తిక మాసం. శివారాధనకు, విష్ణుభక్తికి, దీపారాధనకు, తులసీ పూజలకు, ఉపవాసాలకు, దాన ధర్మాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చే ఈ మాసం భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. కార్తిక మాసం అనగానే తెల్లవారు జామున నదీస్నానాలు, శివాలయాల్లో మారుమోగే రుద్ర నమక చమకాలు, ఆలయ ప్రాంగణాల్లో వెలిగే వేలాది దీపాలు, తులసికోట ముందు భక్తితో వెలిగించే ప్రమిదలు, కార్తిక సోమవార వ్రతాలు.. ఇలా ఒక నెల రోజుల వ్యవధిలో ఇన్ని నియమాలు పాటించమని ధర్మశాస్త్రాలు సూచించడం వెనక అనేక ఆధ్యాత్మిక శాస్త్రీయ రహస్యాలు దాగి ఉన్నాయి. కృత్తికా నక్షత్రంతో కూడిన పౌర్ణమి కాబట్టి ఈ మాసానికి కార్తికం అని పేరు. కృత్తిక అంటే అగ్ని. దానిని యజ్ఞం ద్వారా ఆరాధిస్తాం. ఆ అగ్నికి సూక్ష్మరూపం దీపం. పంచభూతాత్మకమైన సృష్టికి ప్రతీక దీపం. కార్తిక మాసంలో వ్రతాలు, నోములతో పాటు దీపారాధనకు ప్రాధాన్యం ఉంది. కార్తికం అంటేనే దీపాల పండుగ. దీపం చీకట్లను దూరం చేస్తుంది. ఒక దీపం అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని అందిస్తుంది. 'అసతో మా సద్గమయ.. తమసో మా జ్యోతిర్గమయ.. మృత్యోర్మా అమృతం గమయ..!' బృహదారణ్యక ఉపనిషత్తులోని ఈ ప్రార్థన భారతీయ ఆధ్యాత్మిక పరంపరలో జ్యోతికి (దీపాల వెలుగుకు) ఉన్న అత్యున్నత స్థానాన్ని తెలుపుతుంది. సూర్యుడు ఈ మాసమంతా తులా-వృశ్చికరాశుల్లో కదులుతుండగా, పౌర్ణమి నాడు చంద్రుడు కృత్తికా నక్షత్రంలో సంచరిస్తాడు. దీంతో కార్తిక మాసంలో సూర్యకాంతి తగ్గి చీకటి దట్టంగా ఉంటుంది. సూర్యాస్తమయం త్వరగా అవుతుంది. మానవుల శరీరమూ శక్తిని పుంజుకోలేక నీరసపడే సమయమిది. ఆ శక్తిని ఉత్తేజితం చేయడంతో పాటు చీకట్లను పారద్రోలేందుకు ఉదయం పూట నెయ్యితో, సాయంకాలం నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తారు. మనలో ఉండే పంచతత్వాలకు ప్రతీకగా అయిదు రుచులతో ఉండే ఉసిరికపైన దీపాన్ని వెలిగించడం ఈ మాసంలో ప్రత్యేకంగా భావిస్తాం. ఈ మాసంలో రెండు సంధ్యలలో దీపారాధన చేస్తారు. వాటిలో సాయం సంధ్యాదీపం విశేషమైనది. ఆ సమయంలో హరిహర ఆలయాల్లో కానీ, పూజా మందిరంలో కానీ, తులసి కోట దగ్గర కానీ దీప ప్రజ్వలన చేస్తారు. కార్తికంలో కనిపించే మరో సంప్రదాయం ఎత్తైన ప్రదేశాల్లో వెలిగించే ఆకాశదీపం. ఇళ్ల వద్ద, ఆలయాల వద్ద ప్రాంతీయ ఆచారాలకు అనుగుణంగా దీన్ని ఏర్పాటు చేస్తారు. ఆకాశం వైపు వెలిగే ఈ జ్యోతి విశ్వవ్యాప్తమైన దైవచైతన్యాన్ని స్మరించే ప్రతీకగా భక్తులు భావిస్తారు. ఈ ఆకాశదీపాలను తులసి కోట పక్కన పొడవైన కొయ్య స్తంభాన్ని ఏర్పాటు చేసి కొయ్య పలకలపైన ఆకాశదీపాన్ని నువ్వుల నూనెతో వెలిగిస్తారు. ఇంటి గడప దగ్గర వెలిగించే దీపం కుటుంబ శ్రేయస్సును కోరుకుంటే, ఆకాశదీపం సమస్త లోక కల్యాణాన్ని ఆకాంక్షించే భావనకు ప్రతీకగా చూస్తాం. కార్తికంలో వెలిగించే దీపం సర్వ శ్రేయోదాయకమని, అలాగే ద్రవ్యాలను బట్టి చేసే దీపదానాలు కూడా చాలా ప్రాధాన్యం నంతరించుకున్నాయి. తమిళనాడులోని తిరువణ్ణామలై (అరుణాచలం)లో అరుణాచల పర్వతంపై వెలిగించే మహాదీపం శివుని అనంతజ్యోతికి ప్రతీక. పర్వత శిఖరంపై కనిపించే ఆ మహాజ్యోతిని దర్శించుకోవడం కోసం లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఒక చిన్న ప్రమిదలో ప్రారంభమైన జ్యోతి, ఒక పర్వత శిఖరంపై విశ్వాన్ని స్మరింపజేసే మహాజ్యోతిగా ఆవిష్కృతమవడం కార్తికమాస ఆధ్యాత్మిక




వైభవానికి ప్రత్యక్ష నిదర్శనంలా కనిపిస్తుంది. శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన మాసంగా ఈ నెలను చెబుతారు. శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే.. ఈ మాసంలో శివుడికి, విష్ణువుకు విశేష పూజలు చేస్తారు అందుకే ఈ మాసాన్ని హరిహర మాసంగా పిలుస్తాం. విష్ణు సహస్రనామ పారాయణం, సత్యనారాయణస్వామి వ్రతాలు, శివారాధన తప్పనిసరిగా చేస్తారు. ఈ మాసంలో మరో ముఖ్యమైన ఆచారం బిల్వార్చన, తులసీ పూజలు. మూడు ఆకులతో కూడిన బిల్వదళాన్ని పరమశివుడికి సమర్పించడం ఈ మాసం శివారాధనలో అత్యంత ప్రీతికరమైనది. 'త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చ త్రియాయుధమ్.. త్రిజన్మ పాపసంహారం ఏకబిల్వం శివార్పణమ్..' అని బిల్వాష్టకంలో చెబుతాం. బిల్వ దళంలోని మూడు ఆకులను త్రిమూర్తులకు, త్రిగుణాలకు, శివుడి త్రినేత్రాలకు ప్రతీకలుగా వివిధ భక్తి వ్యాఖ్యానాలు వివరిస్తాయి. బిల్వదళాన్ని సమర్పించడం అంటే ప్రకృతి ప్రసాదించిన ఒక పవిత్రమైన కానుకను భగవంతుడికి అర్పించడం. ఇందులో భక్తి, వినయం, సమర్పణ భావం ప్రధానమైనవి. ఇదే మాసంలో తులసీ ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. విష్ణుభక్తి సంప్రదాయంలో తులసిని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. కార్తికంలో శ్రీమహావిష్ణువుకు తులసీదళాలతో పూజచేయడం విశేష ఫలప్రదమని పురాణాలు పేర్కొన్నాయి. తులసి ప్రాశస్త్యం కేవలం పూజా విధానానికే పరిమితం కాదు. భారతీయ గృహ సంస్కృతిలో తులసి అత్యంత పవిత్రమైన జీవన సంప్రదాయం. కార్తిక మాసంలో తులసీ కల్యాణం ముఖ్యమైన వేడుక. తులసీ అమ్మవారికి, శ్రీమహావిష్ణువు స్వరూపమైన శాలగ్రామం లేదా శ్రీకృష్ణుడితో వివాహం జరిపిస్తారు. ఈ వేడుక వెనక ఉన్న పురాణగాథ బృందాదేవి చరిత్రతో అనుసంధానమై ఉంటుంది. శివభక్తి గొప్పదా, విష్ణుభక్తి గొప్పదా అనే భేదం లేకుండా కార్తిక దామోదరుడుగా విష్ణువును, రుద్రుడుగా పరమేశ్వరుని కొలుస్తాం. ఈ అద్వైత తత్వాన్ని లోకానికి చాటిచెప్పడంలో భాగంగా హరిహరసుతుడైన అయ్యప్పను ఈ మాసంలోనే విశేషంగా పూజిస్తారు. అటు శాస్త్రీయంగా, ఆధ్యాత్మికంగా ప్రాధాన్యం కలిగిన ఈ కార్తిక మాసంలో నదీస్నానం, దేవతార్చనం, సత్య నారాయణ వ్రతం, దీపారాధన, దీపదానం మొదలైనవి నియమనిష్ఠలతో ఆచరించిన వారికి అక్షయ సంపదలు, సకల శుభాలు కలుగుతాయని ప్రజల నమ్మకం. తెల్లవారుజామున నదీస్నానం మొదలు సాయంత్రం ప్రమిద వెలిగించే వరకు, తులసి కోట నుంచి శివాలయం వరకు, బిల్వ దళం నుంచి ఉసిరి వృక్షం వరకు ప్రతి ఆచారంలోనూ ఒక విశ్వాసం ఉంది. ప్రతి విశ్వాసం వెనకా ఒక తాత్విక భావన నిగూఢంగా కనిపిస్తుంది. ఒక చిన్న ప్రమిదలో విశ్వతత్వం, ఒక తులసీదళంలో భక్తి పరిమళం, బిల్వపత్రంలో శివ రహస్యం.. ఇలా ప్రతీ ఆచారం వెనక అంతరార్థం.. అదే కార్తిక మాస రహస్యం. ఇక్కడ దీపం వెలుగు మాత్రమే కాదు.. జ్ఞానానికి ప్రతిరూపం, చెట్టు కేవలం వృక్షం కాదు జీవనాధారం, నది కేవలం ప్రవహించే నీరు కాదు జీవన సంస్కృతి. ఈ సమస్త ప్రకృతిలో ఒకే పరమతత్వాన్ని దర్శించడమే భారతీయ ఆధ్యాత్మికతలోని అంతరార్థం. అలాంటి ప్రకృతి ఆరాధనకు, అంతరంగ సాధనకు, దైవ చింతనకు ఒక ప్రత్యేకమైన వేదిక కార్తిక మాసం.

గాజా విషయంలో నెతన్యాహు మోసం

ఆత్మకథలో బైడెన్ కీలక వ్యాఖ్యలు

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ తన ఆత్మకథలో తీవ్ర ఆరోపణలు చేశారు. గాజా యుద్ధ సమయంలో పౌరుల ప్రాణనష్టాన్ని తగ్గిస్తామని నెతన్యాహు పదేపదే హామీ ఇచ్చి మాట తప్పారని బైడెన్ విమర్శించారు. ఇజ్రాయెల్ దీర్ఘకాలిక ప్రయోజనాల కంటే, తన స్వల్పకాలిక రాజకీయ అవసరాలకే నెతన్యాహు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన దుయ్యబట్టారు. న విడుదల కానున్న తన ఆత్మకథ 'ప్రామిస్ మీ, అమెరికా'లో బైడెన్ ఈ విషయాలను వెల్లడించారు. ఈ పుస్తకంలోని కొన్ని కీలక భాగాలను సీఎన్ఎన్ ప్రచురించింది. అక్టోబర్ 7, 2023న హమాస్ దాడుల తర్వాత ప్రారంభమైన గాజా యుద్ధంలో, పౌరుల ప్రాణనష్టాన్ని తగ్గించాలని తాను నెతన్యాహును పలుమార్లు కోరినట్లు బైడెన్ తెలిపారు. "పౌర మరణాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత మరింత మంది పౌరులు ప్రాణాలు కోల్పోయేలా దాడులు జరిగేవి. నిలబెట్టుకోలేని హామీలు ఇవ్వడంలో నెతన్యాహుకు ఎలాంటి సంకోచం లేదు," అని బైడెన్ తన పుస్తకంలో రాశారు. హమాస్ దాడుల తర్వాత ఇజ్రాయెల్‌కు అండగా నిలిచినందుకు తాను ఎన్నటికీ చింతించనని బైడెన్ స్పష్టం చేశారు. అయితే, ఆ యుద్ధంలో అపారమైన సంఖ్యలో అమాయక పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. ఒక రాజనీతిజ్ఞుడిలా ఆలోచించడంలో నెతన్యాహు విఫలమయ్యారని, ఆయన తీరు కొన్నిసార్లు డొనాల్డ్ ట్రంప్‌ను గుర్తుకు తెచ్చేదని బైడెన్ వ్యాఖ్యానించారు. కాగా, ఈ ఆరోపణలపై నెతన్యాహు కార్యాలయం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

ఓంకారేశ్వరస్వామి ఆలయం నుంచే అంతా



హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టు ప్రస్తుతం అత్యంత చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు నది పరీవాహక ప్రాంతాల అభివృద్ధి, మరోవైపు చారిత్రక, ఆధ్యాత్మిక కేంద్రాల పునరుద్ధరణ పేరిట ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోంది. ఇందులో భాగంగా మంచిరేవుల ప్రాంతంలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణ కోసం ప్రభుత్వం ఏకంగా రూ. 1108.27 కోట్ల నిధులను కేటాయించింది. ఈ ఆలయానికి సుమారు 1,400 ఏళ్ల చరిత్ర ఉంది.ఈ ప్రాజెక్టును కేవలం ఆలయ పునరుద్ధరణకు మాత్రమే పరిమితం చేయట్లేదు. దీని వెనుక బలమైన రాజకీయ, వ్యూహాత్మక కోణాలు దాగి ఉన్నాయి. మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టుపై మొదటి నుంచి విపక్షాలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మతపరమైన, సాంస్కృతిక అంశాలను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని ఆకర్షించాలని అధికార పార్టీ ఎత్తుగడ వేసినట్లు అర్థమవుతోంది. రూ.700 కోట్ల ప్రాథమిక అంచనా వ్యయాన్ని ఏకంగా రూ.1,108 కోట్లకు పెంచడం ప్రభుత్వ ప్రాధాన్యతలను, సంకల్పాన్ని చాటుతోంది.

దక్షిణ కాశీగా అభివర్ణిస్తూ చేపట్టబోయే ఈ అభివృద్ధి పనుల్లో రూ.598.98 కోట్లు కేవలం నిర్మాణ పనులకే కేటాయించడం విశేషం. అలాగే 100 అడుగుల భారీ శివుడి విగ్రహం, రాజగోపురాలు, పుష్కరిణి వంటి హంగులు దీనికి వన్నె తేనున్నాయి. నగరంలోని ప్రధాన ప్రాంతాలను అనుసంధానించేందుకు రూ.159.62 కోట్లతో ఆరు లైన్ల రహదారి నిర్మాణాన్ని కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు కేవలం ఆధ్యాత్మిక పర్యాటకానికే పరిమితం కాకుండా, రియల్ ఎస్టేట్ రంగాన్ని, ముఖ్యంగా నార్సింగి, కోకాపేట, మణికొండ పరిసర ప్రాంతాల్లోని భూముల విలువను మరింత పెంచుతుందనే వాదన కూడా ఉంది.గత ప్రభుత్వాల హయాంలో ఓంకారేశ్వర ఆలయ పునరుద్ధరణ అంశం కేవలం ప్రకటనలకే పరిమితమైంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్యాచరణ దిశగా అడుగులు వేస్తోంది. అయితే, ప్రజాధనాన్ని భారీగా వెచ్చిస్తున్న ఈ ప్రాజెక్టులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, నిర్దేశిత సమయంలోగా పారదర్శకంగా పూర్తవుతాయా లేదా అనేదే పెద్ద సమస్యగా మారింది. ఏది ఏమైనప్పటికీ, మూసీ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ ఆలయాల పునరుద్ధరణ తెలంగాణ రాజకీ

తెలంగాణలో భూ రీసర్వేకు కొత్త విధానం



నిజామాబాద్ : తెలంగాణ ప్రభుత్వం భూ రీసర్వే ప్రక్రియలో కీలక మార్పులు చేయాలని నిర్ణయించింది. ఈ మార్పులు క్షేత్రస్థాయి సమస్యలు, అధికారుల అనుభవాలు మరియు స్థానిక పరిస్థితుల ఆధారంగా రూపొందించబడ్డాయి. రీసర్వే కోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ వోపీ)లో మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మార్పుల గురించి ఆదాయ మరియు గృహ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు మరియు సర్వే అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సమీక్షలో రీసర్వే మరియు గృహ పథకాల పురోగతిపై దృష్టి పెట్టారు.ప్రభుత్వం కొన్ని ప్రాంతాలు ఎస్‌వోపీ ప్రకారం రీసర్వేను సక్రమంగా నిర్వహిస్తున్నాయని గుర్తించింది. అయితే, ఇతర ప్రాంతాలలో స్థానిక పరిస్థితుల ఆధారంగా వేరు వేరు పద్ధతులు అనుసరించబడుతున్నాయి. మంత్రి క్షేత్రస్థాయి అధికారుల సూచనలు మరియు అనుభవాలను మార్పుల కోసం పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.కలెక్టర్లకు సమగ్ర భూ రీసర్వేను నిరంతరం పర్యవేక్షించమని ఆదేశించారు. రీసర్వే పూర్తయిన తర్వాత భూమి యజమానులకు అభ్యంతరాలు వ్యక్తం చేయడానికి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. సంబంధిత గ్రామాలలో ప్రతి 15 రోజులకు ఒక నోటీసు పంపించాలని సూచించారు. భూమి యజమానులకు ఎలాంటి సందేహాలు లేకుండా పూర్తి సమాచారం అందించాలి. ఆదాయ మరియు అటవీ భూముల సరిహద్దులను గుర్తించడంలో గందరగోళం నివారించడానికి అధికారులు మరియు కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 22ఏ భూముల గురించి ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.కొన్ని జిల్లాలలో 22ఏ భూములకు సంబంధించిన సమస్యలు కొనసాగుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి కలెక్టర్లకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నల్గొండ మరియు ఖమ్మం జిల్లాల కలెక్టర్లు రీసర్వే నిర్వహణలో మెరుగైన పనితీరు చూపించడంతో ప్రశంసించబడ్డారు.నిజామాబాద్ జిల్లాలో సర్వే పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేయబడింది. కలెక్టర్లకు పనితీరు మెరుగుపరచాలని మరియు సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూ రీసర్వేను త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం సాంకేతిక వనరులను పెంచుతోంది.పాలేరు నియోజకవర్గాన్ని సమగ్ర రీసర్వేకు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. పాలేరు నియోజకవర్గంలో 141 ఆదాయ గ్రామాలలో రీసర్వే జరుగుతోంది. రాష్ట్రంలో ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలు మరియు రెండు రోవర్లు కేటాయించబడ్డాయి.మొత్తం 708 రోవర్లు సర్వే కోసం ఉపయోగించబడుతున్నాయి. ఒక వారం లోపు అదనంగా 400 రోవర్లు అందుబాటులోకి రానున్నాయి. సర్వే పనిని వేగవంతం చేయడం మరియు సరిహద్దుల గుర్తింపును మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యం.మంత్రి గృహ నిర్మాణ పథకాల గురించి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రెండు బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ స్థితిని సమీక్షిస్తున్నారు. గృహం కేటాయించడానికి అర్హులైన లబ్ధిదారులను వెంటనే గుర్తించాలి.ఇందిరమ్మ గృహ పథకం అర్హులైన పేద వ్యక్తులకు త్వరగా లాభం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. నల్గొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్, హనుమకొండ వంటి జిల్లాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించమని కలెక్టర్లకు ఆదేశించారు. ప్రభుత్వానికి భూమి రీసర్వే ప్రక్రియలో మార్పులు చేయడం మరియు పేదలకు గృహం కోసం భూమిని గుర్తించడం ముఖ్యమైన లక్ష్యం.ఈ మార్పులు రీసర్వే ప్రక్రియలో ఎదురైన వ్యావహారిక సమస్యలను పరిష్కరించడానికి ఉద్దేశించబడ్డాయి. ప్రభుత్వం రీసర్వే యొక్క సమర్థవంతమైన అమలుకు కట్టుబడి ఉంది. భూమి యజమానులతో సమయానికి సమాచారాన్ని అందించడం ముఖ్యమని మంత్రి తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎస్‌వోపీ మార్పులు రీసర్వేలో సమర్థతను పెంచడానికి ఉద్దేశించబడ్డాయి. ప్రభుత్వానికి గృహ పథకాల కోసం భూమి గుర్తించడం ప్రాధమికత ఉంది.రీసర్వేలో పాల్గొనే వివిధ విభాగాల మధ్య సమన్వయం అవసరమని మంత్రి హైలైట్ చేశారు. ఈ మార్పులు భూ రీసర్వేలో సాఫీగా కార్యకలాపాలను సులభతరం చేయడానికి ఆశించబడుతున్నాయి. కొన్ని జిల్లాలలో కొనసాగుతున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోంది.

డిజిటల్ ట్విన్ టెక్నాలజీతో నీటి వృధాకు చెక్...



హైదరాబాద్, : నీటి వృథాను అరికట్టేందుకు హైదరాబాద్ ట్రిపుల్ ఐటీ స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్ పరిశోధకులు 'డిజిటల్ ట్విన్' టెక్నాలజీని సూచిస్తున్నారు. ఈ విధానంతో ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, కార్యాలయాలు, పరిశ్రమల్లో కనీసం 20 శాతం నీటిని ఆదా చేయవచ్చని చెబుతున్నారు. పైప్‌లైన్లు, ట్యాంకులు, వాల్వులకు సెన్సర్లు అమర్చి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌తో అనుసంధానిస్తారు. ఎక్కడ లీకేజీలు ఉన్నా, నీటి ఒత్తిడి తగ్గినా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సమాచారం అందుతుంది. అవసరమైతే అక్కడి నుంచే వాల్వులను కంట్రోల్ చేయవచ్చు. అపార్ట్‌మెంట్లలో ప్రతి ఫ్లాట్ ఎంత నీటిని వినియోగిస్తోందో కూడా తెలుసుకోవచ్చు. నల్లాలు తెరిచి వదిలేస్తే హెచ్చరికలు ఇవ్వడంతో పాటు ఆటోమేటిక్‌గా మూసివేసే అవకాశమూ ఉంటుంది. నీటి నాణ్యతను పర్యవేక్షించేందుకు కూడా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది.నీటి వృథాను అరికట్టి భవిష్యత్తు అవసరాల కోసం నీటిని పొదుపు చేసేందుకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తోంది. ప్రస్తుతం ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో.. రానున్న రోజుల్లో నీటి కొరత రానుందనే హెచ్చరికల నేపథ్యంలో ఉన్న నీటిని చాలా పొదుపుగా వాడుకోవడం కూడా చాలా అవసరం. ఈ నేపథ్యంలోనే ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, ఆఫీసులు, పరిశ్రమల్లో నీటి వినియోగాన్ని పర్యవేక్షిస్తూ వృథాను తగ్గించేలా 'డిజిటల్ ట్విన్' వ్యవస్థను ఉపయోగించుకోవచ్చని హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ట్రిపుల్ ఐటీ) స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్ పరిశోధకులు సూచిస్తున్నారు. ఈ విధానంతో కనీసం 20 శాతం నీటి వృథాను అరికట్టవచ్చని చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఈ టెక్నాలజీ ఎంతో ఉపయోగకరంగా మారుతుందని వివరిస్తున్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం ఒక వ్యక్తికి రోజుకు సుమారు 130 లీటర్ల నీరు అవసరం అవుతుంది. అయితే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో ప్రజలు స్థానిక సంస్థలు సరఫరా చేసే నీటితో పాటు వ్యక్తిగత బోర్లు, ఇతర నీటి వనరులపై ఆధారపడుతున్నారు. ఈ నీటిని వినియోగించే క్రమంలో పెద్ద మొత్తంలో వృథా చేస్తున్నారు. స్నానం చేయడం, దుస్తులు ఉతకడం, వంట పాత్రలు శుభ్రం చేయడం, మొక్కలకు నీరు పోయడం, వాహనాలు కడగడం వంటి పనుల్లో అవసరానికి మించి నీటిని వినియోగిస్తున్నారు. మరోవైపు.. ఎల్‌నినో ప్రభావం వచ్చే ఏడాది మార్చి వరకు కొనసాగవచ్చన్న అంచనాల నేపథ్యంలో నీటి పొదుపుపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.నీటి సరఫరా వ్యవస్థను డిజిటల్ రూపంలో పర్యవేక్షిస్తూ.. ఎక్కడ ఎంత నీరు వినియోగిస్తున్నారు.. ఎక్కడ లీకేజీలు జరుగుతున్నాయి.. ఎక్కడ నీటి ఒత్తిడి తగ్గుతోంది.. వంటి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే సాంకేతిక విధానమే డిజిటల్ ట్విన్. ఇందుకోసం నీటి సరఫరా పైప్‌లైన్లు, స్టోరేజ్ ట్యాంకులు, వాల్వులకు ప్రత్యేక సెన్సర్లను అమర్చుతారు. వీటిని ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) టెక్నాలజీతో అనుసంధానిస్తారు. ఉదాహరణకు హైదరాబాద్ నగరానికి రోజుకు 500 మిలియన్ గ్యాలన్ల నీటిని సరఫరా చేస్తుంటే.. వివిధ కారణాలతో 20 నుంచి 25 శాతం నీరు వృథా అవుతోందని అంచనా. డిజిటల్ ట్విన్ వ్యవస్థ ద్వారా ఈ వృథాను గుర్తించి కంట్రోల్ చేయవచ్చని చెబుతున్నారు.పైప్‌లైన్‌లో ఎక్కడైనా పగుళ్లు ఏర్పడినా, నీటి ఒత్తిడి తగ్గినా, స్టోరేజ్ ట్యాంకుల నుంచి సరఫరాలో సమస్య వచ్చినా కమాండ్ కంట్రోల్ కేంద్రంలోని తెరపై వెంటనే సమాచారం కనిపిస్తుంది. పైప్‌లైన్ పగిలినప్పుడు సిబ్బంది అక్కడికి వెళ్లి వాల్వులు మూసే వరకు వేచి చూడాల్సిన అవసరం ఉండదు. సిమ్యులేటర్ సాఫ్ట్‌వేర్ సాయంతో కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచే సంబంధిత వాల్వులను నిలిపివేయవచ్చు. ఈ విధానాన్ని అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లోనూ అమలు చేయవచ్చు. ప్రతి ఫ్లాట్‌కు నీరు సరఫరా చేసే పైపులకు సెన్సర్లు అమర్చడం ద్వారా ఏ ఇంట్లో ఎంత నీరు వినియోగిస్తున్నారో తెలుసుకోవచ్చు. ఉదాహరణకు ఒక ఫ్లాట్‌లో నలుగురు నివసిస్తుంటే రోజుకు 520 లీటర్ల నీరు సరిపోతుందని అంచనా వేస్తే.. అదే ఫ్లాట్‌లో 900 లీటర్లు వినియోగిస్తున్నారంటే అవసరానికి మించి నీటిని వాడుతున్నట్లు గుర్తించవచ్చు. తద్వారా వినియోగదారులను అప్రమత్తం చేసి నీటి వృథాను తగ్గించవచ్చు. అంతేకాదు.. పైప్‌లైన్లు, సంపులు, ట్యాంకుల్లో లీకేజీలు ఏర్పడితే సెన్సర్లు వెంటనే గుర్తించి డాష్‌బోర్డుకు సమాచారం పంపిస్తాయి. ఇంట్లో ఎవరైనా నల్లా తెరిచి అలాగే వదిలేసినా, చిన్నపిల్లలు బాత్‌రూమ్, సింక్ వద్ద నల్లా మూయడం మర్చిపోయినా సంబంధిత ఫ్లాట్‌లో హెచ్చరికలు జారీ చేయవచ్చు. వారు స్పందించకపోతే సెన్సర్ల సాయంతో ఆటోమేటిక్‌గా నల్లాను మూసివేసే అవకాశం కూడా ఉంటుంది.గేటెడ్ కమ్యూనిటీల్లో రోజులో ఏ సమయాల్లో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందో సెన్సర్ల ద్వారా తెలుసుకోవచ్చు. ఈ వివరాల ఆధారంగా నీటి సరఫరా ఒత్తిడిని కంట్రోల్ చేయవచ్చు. 24 గంటలూ నీటి సరఫరా కొనసాగిస్తూనే.. అవసరమైన సమయాల్లో ఎక్కువ ఒత్తిడితో, వినియోగం తక్కువగా ఉన్న సమయాల్లో ఒత్తిడిని తగ్గించడం ద్వారా 10 శాతం వరకు నీటిని ఆదా చేయవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. ఈ డిజిటల్ ట్విన్ వ్యవస్థతో కేవలం నీటి వృథాను అరికట్టడమే కాకుండా మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చని పేర్కొంటున్నారు.నీటి నాణ్యత, కాలుష్య ప్రభావాన్ని నిరంతరం పర్యవేక్షించవచ్చు. కలుషిత నీటి కారణంగా వ్యాపించే వ్యాధులను ముందుగానే గుర్తించి కంట్రోల్ చేసే అవకాశాలు ఉంటాయి. ఒకసారి ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తే నిరంతరం పనిచేస్తుందని ప్రస్తుతం నీటి నిర్వహణ కోసం చేస్తున్న ఖర్చుతో పోలిస్తే తక్కువ వ్యయంతోనే దీన్ని ఏర్పాటు చేసుకోవచ్చని ట్రిపుల్ ఐటీ స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్ చీఫ్ టెక్నాలజీ ఆర్కిటెక్ట్ అనురాధ వట్టెం వివరించారు. నీటి కొరత ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో టెక్నాలజీ ఉపయోగించి ప్రతి చుక్క నీటినీ సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఈ విధానం సూచిస్తోంది.

మెగాస్టార్ చుట్టూ ఊహాగానాలు...!



హైదరాబాద్: మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలో అందరి వాడు. పరిశ్రమకు పెద్ద దిక్కు. ఆయన పెద్దరికం మీద అందరికీ నమ్మకం ఉంది. అనేక సమస్యలను ఆయన పరిష్కరిస్తూ వస్తున్నారు. ఇక చిరంజీవి స్వభావానికి రాజకీయాలు పడవని సన్నిహితులు అంటారు. ఆయన మెత్తని స్వభావం కలిగిన వారు. అందుకే ఆయన రాజకీయాల్లోకి ఎంత తొందరగా వెళ్లాలో అంతే వేగంగా వెనక్కి తిరిగారు. అది కూడా ఎలాంటి విమర్శలు పెద్దగా లేకుండానే గౌరవంగా తప్పుకున్నారు. ఇక తన జీవితం అంతా సినిమాలకే అంకితం అని ఆయన పదే పదే అనేక సార్లు చెప్పి ఉన్నారు. అయినా సరే మెగాస్టార్ చుట్టూ ఎపుడూ రాజకీయ ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ఆయన విషయంలో మరోసారి అలాంటి వార్తలే ప్రచారంలో ఉంటూ వస్తున్నాయి.ఇదిలా ఉంటే హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర హోంమంత్రి బీజేపీ అగ్ర నేత అమిత్ షాను మెగాస్టార్ చిరంజీవి ఆయన కుమారుడు రామ్ చరణ్ తో పాటుగా వెళ్ళి కలిశారు. ఇది మర్యాదపూర్వకమైన భేటీ అని చెబుతున్నా కూడా చిరంజీవి రాజకీయం గురించి మరోసారి చర్చించే విధంగా వార్తా కథనాలు అల్లుతున్న వారూ ఉన్నారు. అయితే అమిత్ షాను కలిసిన ప్రముఖులలో అనేక రంగాలకు చెందిన వారు ఉన్నారు. అందులో మై హోం నుంచి రామేశ్వరరావు, అలాగే ఒక ప్రముఖ తెలుగు టీవీ చానెల్ అధినేత ఇంకా అనేక మంది ఉన్నారు. అయితే అందరి దృష్టి మాత్రం మెగాస్టార్ మీదనే ఉంది. ఎందుకంటే ఆయన సినీ దిగ్గజం, కేంద్ర మాజీ మంత్రి, అంతే కాదు జనసేన అధినేత పవన్ కి సోదరుడు కాబట్టి అని అంటున్నారు. ఇక పవన్ ఏపీలో కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా ఉన్నారు. ఆ కూటమిలో బీజేపీ కూడా ఉంది. అలా ఆ బంధాన్ని కూడా కలుపుతూ చిరంజీవి రాజకీయాల మీద చర్చించే వారూ ఉన్నారు..అయితే అమిత్ షాని చిరంజీవి కలవడం వెనక రాజకీయం లేదని అంటున్నారు. కేవలం మర్యాదపూర్వకమైన భేటీ అని చెబుతున్నారు. ఈ సందర్భంగా టాలీవుడ్ సినీ రంగం పరిస్థితులలో పాటు తమ సినిమాల గురించి చర్చకు వచ్చినట్లుగా చెబుతున్నారు. ఇక చిరంజీవి విషయానికి వస్తే ఆయన రాజకీయంగా అందరి వాడుగా ఉన్నారని గుర్తు చేస్తున్నారు. ఆయనకు పార్టీలతో సంబంధం లేదని కూడా అంటున్నారు. ఏపీలో ఈ మధ్య పర్యటించిన మెగాస్టార్ కూటమి ప్రభుత్వం పాలన బాగుందని చెప్పారని అంటున్నారు. అలాగే రేవంత్ రెడ్డితో కూడా అనేక వేదికలు పంచుకున్నారని అంటున్నారు. ఇలా అందరి వాడుగా ఉంటూ వస్తున్న చిరంజీవి రాజకీయాలలో క్రియాశీలకం అవుతారు అన్నది కేవలం ఊహాగానాలే అని అంటున్నారు. అయితే కమలం పార్టీకి ఆశలు మాత్రం ఉన్నాయని అంటున్నారు.

ఇప్పటికే పవన్ కళ్యాణ్ కూటమిలో ఉన్నారు. చిరంజీవి వంటి బిగ్ ఫిగర్ కనుక తమతో ఉంటే తెలంగాణాలో కూడా అధికారానికి మరింత సులువు అవుతుందన్న లెక్కలు బీజేపీకి ఉన్నాయని చెబుతున్నారు. అయితే చిరంజీవి తిరిగి రాజకీయాల్లోకి వస్తారా అంటే అది ఈజీ కాదు కదా అసలు కుదిరే వ్యవహారం కానే కాదని అంటున్నారు. ఒక విధంగా చిరంజీవి రాజకీయం అన్నది ముగిసిన అధ్యాయం అని కూడా అంటున్నారు. అయితే కాలం ఎపుడూ గొప్పది చూడాలి మరి ఊహాగానాలు అలాగే ఉంటాయా లేక ఏమవుతాయి అన్నది.

ఐదు ఇండస్ట్రీస్ పై పీసీబీపై వేటు



మెదక్, : సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్, కొల్లూరులో నిర్మాణ ప్రాజెక్టుల నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళితో వాయు కాలుష్యం పెరుగుతుండటంపై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) కఠిన చర్యలకు సిద్ధమైంది. పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించిన ఐదు నిర్మాణ ప్రాజెక్టులతోపాటు, ఒక రెడీ మిక్స్ కాంక్రీట్ (ఆర్ఎంసీ) ప్లాంట్‌ను మూసివేయాలని టాస్క్‌ఫోర్స్ కమిటీ సిఫారసు చేసింది. వీటికి సంబంధించిన బ్యాంకు గ్యారంటీలను కూడా జప్తు చేయాలని సూచించింది. సంగారెడ్డి జిల్లా పరిధిలోని ఈ ప్రాంతాల్లో భారీ నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతుండటంతో పరిసర ప్రాంతాల్లో దుమ్ము, ధూళి సమస్య తీవ్రమవుతోంది. దీనిపై స్థానికుల నుంచి ఫిర్యాదులు అందడంతో పీసీబీ ప్రత్యేక దృష్టి సారించింది. సనత్‌నగర్‌లోని పీసీబీ ప్రధాన కార్యాలయంలో 16 నిర్మాణ ప్రాజెక్టుల పనితీరుపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదుల తీవ్రతను పరిగణనలోకి తీసుకుని రోలింగ్ టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పలు ప్రాజెక్టుల వద్ద పర్యావరణ నిబంధనలు పాటించడం లేదని, దుమ్ము నియంత్రణకు తగిన చర్యలు తీసుకోకపోవడంతో వాయు కాలుష్యం పెరుగుతున్నట్లు గుర్తించారు. దీంతో నిబంధనలు ఉల్లంఘించిన ఐదు నిర్మాణ ప్రాజెక్టుల కార్యకలాపాలను నిలిపివేయాలని టాస్క్‌ఫోర్స్ కమిటీ సిఫారసు చేసింది.అదేవిధంగా ఒక నిర్మాణ ప్రాజెక్టుకు అనుబంధంగా పనిచేస్తున్న ఆర్ఎంసీ ప్లాంట్‌లోనూ తీవ్రమైన ఉల్లంఘనలు గుర్తించారు. పీసీబీ నుంచి అవసరమైన అనుమతులు తీసుకోకుండానే ప్లాంట్ నిర్వహిస్తుండటంతోపాటు, కాలుష్య నియంత్రణకు అవసరమైన ఏర్పాట్లు చేయలేదని తనిఖీల్లో వెల్లడైంది. కాంక్రీట్ తయారీ సమయంలో వెలువడే ధూళిని నియంత్రించకపోవడం వల్ల పరిసర ప్రాంతాల గాలి నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ ప్లాంట్ కార్యకలాపాలను కూడా తక్షణమే నిలిపివేయాలని కమిటీ సిఫారసు చేసింది.నిర్మాణ రంగ కార్యకలాపాల కారణంగా నివాస ప్రాంతాల్లో వాయు కాలుష్యం పెరగకుండా చూడటంతోపాటు, పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై కఠినంగా వ్యవహరించాలన్న ఉద్దేశంతో పీసీబీ ఈ చర్యలకు ఉపక్రమించింది. ప్రాజెక్టుల మూసివేతతోపాటు బ్యాంకు గ్యారంటీల జప్తునకు సంబంధించిన సిఫారసులపై తదుపరి చర్యలు తీసుకోనుంది.

ఆత్మగౌరవం నినాదం వెనుక...!

హైదరాబాద్, : దివంగత నాయకుడు, ఉమ్మడి ఏపీకి దాదాపుగా ఎనిమిదిన్నరేళ్ళ పాటు పాలించి మూడు సార్లు ముఖ్యమంత్రి అయిన ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావడానికి కొన్ని కీలక పరిణామాలు ఆనాడు దారి తీశాయి. అందులో ముఖ్యమైనది ఆత్మ గౌరవం. తెలుగు వారికి ఆత్మగౌరవం అంతా ఢిల్లీ పెద్దలకు తాకట్టు పెడుతున్నారు అని ఎన్టీఆర్ ఆనాడు ఉమ్మడి ఏపీ అంతా తిరిగి నలు చెరగులా ప్రచారం చేశారు. అది వజ్రాయుధంగా మారి అప్పటికి మూడు దశాబ్దాల పైగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో కూల్చివేసింది. అలా పార్టీ పెట్టిన తొమ్మిది నెలలలోనే టీడీపీ అధికారం అందుకుంది అంటే దాని వెనక అంతటి పవర్ ఫుల్ నినాదం ఉంది అన్న మాట మళ్ళీ ఇన్నాళ్ళకు ఆ నినాదం బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోట వినిపిస్తోంది. తాజాగా ఆయన పార్టీ సమావేశాలలో మాట్లాడుతూ కాంగ్రెస్ బీజేపీ నేతలు ఇద్దరూ ఢిల్లీలో వారి పార్టీ అధినేతల ముందు తల వంచుతున్నారని ఘాటు కామెంట్స్ చేశారు. ఢిల్లీ వెళ్ళిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాంధీల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నది లేకుండా కాంగ్రెస్ అగ్ర నేతల ముందు భయపడిపోతున్నారని నిందించారు. ఇది తెలంగాణా ఆత్మ గౌరవం కాదా అన్నారు. కేంద్ర మంత్రిగా ఉంటూ : తెలంగాణకు కేంద్ర మంత్రి అమిత్ షా వస్తే కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆయనకు దారి సరి చేస్తూ పాదయాత్రలో వ్యవహరించిన తీరుని కూడా కేటీఆర్ తప్పుపట్టారు. అసలు రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా బండి సంజయ్ కి కేంద్ర మంత్రిగా తాము ఉన్నామని గమనించుకోవాలని ఆయన సూచించారు. బీజేపీ అయినా కాంగ్రెస్ అయినా అగ్ర నేతలు తెలంగాణా నాయకులను తగ్గించి చూస్తున్నారు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీగా బీజేపీ చెప్పులు మోసే పార్టీగా మారిందని హాట్ కామెంట్స్ చేశారు. : తెలంగాణా ఆత్మ గౌరవం నిలబెట్టాలీ బీఆర్ఎస్ మాత్రమే ఉండాలని ఆయన అన్నారు. ఢిల్లీ పాలకులను నిలదీయాలంటే బలమైన ప్రాంతీయ పార్టీల అవసరం అని ఆయన చెప్పుకొచ్చారు. తెలంగాణా ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసే జాతీయ పార్టీలను అంతా వ్యతిరేకించాలని కేటీఆర్ కోరారు. ఆయన అలా నినదించడం ఇపుడు కొత్త చర్చకు దారి తీస్తోంది.

తెలంగాణాలో రెండు జాతీయ పార్టీల మధ్యలో బీఆర్ఎస్ అనే ప్రాంతీయ పార్టీ ఉంది. ఆ రెండు జాతీయ పార్టీలు ప్రజలకు మేలు చేయలేవని ప్రచారం చేస్తూ వచ్చిన బీఆర్ఎస్ ఇపుడు రూట్ మార్చింది అని అంటున్నారు. ఆత్మ గౌరవ నినాదం తీసుకుని వస్తోందని గుర్తు చేస్తున్నారు. ఈ నినాదం ఎన్టీఆర్ టీడీపీకి ఇంధనంగా పనిచేసింది. అదే తీరున బీఆర్ఎస్ జనంలోకి వెళ్లాలని చూస్తోందా అన్న చర్చ సాగుతోంది. ముఖ్యంగా తెలంగాణా రాష్ట్ర సాధన అంతా నీరు నిధులు నియామకాలతో పాటు ఆత్మ గౌరవ పోరాటం మీదనే ఆధారపడి సాగింది. అందుకే బీఆర్ఎస్ మరోసారి ఈ నినాదానికి పదును పెడుతోంది అని అంటున్నారు. అయితే హైకమాండ్ కి జవాబు దారీగా ఉండడంలో తప్పేంటి అని కాంగ్రెస్ బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. వక్ర భాష్యాలు బీఆర్ఎస్ చేస్తోంది అని విమర్శిస్తున్నాయి

వియత్నం కార్లతో 30వేల జీతం...?

హైదరాబాద్, : హైదరాబాద్ లాంటి మహానగరంలో అవసరాలకు సరిపడా సౌకర్యాలు ఎప్పుడూ గగనమే.. దాన్ని ఆసరాగా చేసుకొని సంపాదించాలే కానీ ఎన్నో అవకాశాలు మనముందు వాలుతాయి.. అలాంటి వినూత్న ఆలోచనతోనే తక్కువ ధరతో ఎక్కువ కంఫర్ట్ తో హైరింగ్ ఇచ్చే వియత్నం కార్లు వచ్చాయి. ఇవి రేటు తక్కువ.. కార్లు చాలా కంఫర్ట్ గా ఉన్నాయట.. యువతకు క్యాబ్ డ్రైవర్స్ గా ఉపాధిని కల్పిస్తున్నారట.. దీనికి ఏం చేయాలంటే ముందుగా 20వేలు డిపాజిట్ చేయాలి. నెలకు 30వేల జీతం మాట్లాడుకొని కారు చేతిలో పెడుతున్నారట.. ఇంత మంచి జీతం.. నడపాల్సింది కారు.. ఇంకేముంది ఇప్పుడు ఈ చీప్ వియత్నం కార్లు నడిపించేందుకు యువత పోటెత్తుతున్నారట.. ఈ కారు డ్రైవర్లకు వారానికి ఒక రోజు హాలీడే కూడా ఇస్తున్నారు. మిగిలిన రోజులు అన్నీ కలిపి మినమం 500 కి.మీలు తిరగాలన్నది టార్గెట్. ఒకవేళ ఎక్కువ తిరిగితే అదనంగా బోనస్ కూడా కల్పిస్తున్నారు. పనిలేదు.. పనిచేయలేం అంటూ బద్దకంగా కూర్చునే వారికి ఇప్పుడు ఇదొక మంచి ఆదాయం మార్గం.. మన అవసరాలకు అనుగుణంగా కొత్త కొత్త ఉపాధి అవకాశాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. కావాల్సిందల్లా మనం శ్రమించడమే.. అవసరం ఉన్న వాళ్లకి అవకాశం ఏదైనా ఓకే అనుకునే వాళ్లకు ఇదో మంచి ఛాన్స్.. వియత్నం కార్లు ఇంత చీప్ గా.. మనకు కంఫర్ట్ గా ఎందుకు ఇస్తున్నారనే డౌట్లు మీకు రావచ్చు. ఎందుకంటే మన ఒక రూపాయికి 273.66 వియత్నం డాంగ్ కరెన్సీ విలువ ఉంది.

అంటే మన 100 రూపాయలు పెడితే వియత్నం వాళ్లకు 27365.96 డాంగ్ లు అన్న మాట.. మన రూపాయికి బలం లేదు అనే వారికి ఇదో గుణపాఠమే కదా.. మనకంటే తక్కువ కరెన్సీ విలువ ఉన్న వియత్నం వాళ్లు సొంతంగా కార్లు తయారు చేసి మన దేశంలో తిప్పుతూ మనకే ఉపాధినిచ్చే కొత్త ఐడియాను సృష్టించారు. మరి ఈ ఉపాధిని ఉపయోగించుకొని బాగుపడడమే మిగిలింది.

ఏఐ దుర్వినియోగానికి చెక్ పెట్టండి : చిరంజీవి

హైదరాబాద్: ఏఐ దుర్వినియోగం, డీప్‌ఫేక్‌లు, డిజిటల్ నకిలీ గుర్తింపులకు వ్యతిరేకంగా మరింత పటిష్ఠమైన రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మెగాస్టార్ చిరంజీవి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని మెగాస్టార్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సలహా మేరకు కిషన్‌రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించిన ఫొటోలను సోషల్ మీడియాలో మెగాస్టార్ పంచుకున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను తనయుడు రామ్ చరణ్‌తో కలిసి చిరంజీవి సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సమయంలో డీప్‌ఫేక్ ముప్పుపై అమిత్ షాతో చర్చించినట్లు చిరంజీవి వెల్లడించారు.


ఆయన సూచన మేరకే కేంద్ర హోంశాఖ, సమాచార, ప్రసార శాఖలను ఉద్దేశించి రూపొందించి

ఇప్పుడు అందరి దృష్టి ఆ ఇండస్ట్రీ వైపు మళ్లింది...!



కోలీవుడ్‌స్టార్ హీరోయిన్ శృతి హాసన్ ఇటీవల ఒక ఈవెంట్‌లో పాల్గొని మలయాళ సినిమా పరిశ్రమపై, తన డ్రీమ్ ప్రాజెక్ట్స్ గురించి ఆసక్తికర మైనవిషయాలు పంచుకున్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. తనకు మలయాళ సినిమాలంటే చాలా ఇష్టమని, ఎప్పటికైనా ఒక మలయాళ చిత్రంలో నటించాలనిఉందని తన మనసులోని మాటను బయటపెట్టారు. తాను మలయాళ సినిమాలకు వీరాభిమానిని అని, అప్పుడప్పుడు అక్కడి సినిమాలు చూస్తుంటానని తెలిపారు. అయితే ఇటీవల ఏ సినిమా చూశానని మాత్రం తనను అస్సలు అడగవద్దని అన్నారు. మలయాళ చిత్ర పరిశ్రమలో భాగం కావాలనేది తన చిరకాల కోరిక అని, ఇప్పటివరకు ఆ అవకాశం కుదరలేదని చెప్పారు. అయితే దీనికి సమయం ఇంకా మించిపోలేదని, సరైన కథ దొరికితే వెంటనే మలయాళంలో నటిస్తానని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుత సినిమా ఇండస్ట్రీ ట్రెండ్ గురించి మాట్లాడుతూ.. ఒకప్పుడు అందరి చూపు బాలీవుడ్ వైపు ఉండేదని, కానీ ఇప్పుడు ఆ రోజులు పూర్తిగా మారిపోయాయని అన్నారు.

వైవిధ్యభరితంగా 'భోగి'..



హీరో శర్వా పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు.హీరో, అతని ప్రేమకథకు సంబంధించిన పాత్రలను పరిచయం చేయడమే కాకుండా.. ఒక రా, ఇంటెన్స్, రూటెడ్, ర్యాజింగ్ ప్రపంచానికి టీజర్ ప్రజెంట్ చేసింది. 1960ల ప్రారంభంలో తెలంగాణ? మహారాష్ట్ర సరిహద్దులోని ఓ కల్పిత గ్రామం నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. తాజాగా మేకర్స్ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. హీరో, అతని ప్రేమకథకు సంబంధించిన పాత్రలను పరిచయం చేయడమే కాకుండా.. గంగగా శర్వాతోపాటు అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి పాత్రల తీరుని టీజర్‌లో చూపించారు.

తన దగ్గర ప్రస్తుతం 26 కథలు సిద్ధంగా ఉన్నాయి...



కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు మిస్కిన్ తనదైన శైలీలో సినిమాలను తెరకెక్కిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లు 'పిశాచి-2', 'ట్రైన్' సినిమాలు షూటింగ్ పూర్తి చేసుకుని చాలాకాలం అవుతున్నప్పటికీ, వివిధ కారణాల వల్ల విడుదల నోచుకోకుండా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మిస్కిన్ తన సినిమాల విడుదలపై, భవిష్యత్తు ప్రాజెక్ట్‌లపై స్పందిస్తూ ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. తన సినిమాల రిలీజ్ గురించి మిస్కిన్ మాట్లాడుతూ.. 'పిశాచి 2', 'ట్రైన్' చిత్రాలు విడుదలవుతాయా లేదా అనే దాని గురించి తాను ఇప్పుడు ఎలాంటి ఆందోళన చెందడం లేదని స్పష్టం చేశారు. ఆ రెండు సినిమాల పని ఎప్పుడో ముగిసిందని, వాటి గురించి తాను ప్రస్తుతం ఆలోచించడం లేదని తేల్చిచెప్పారు. అంతేకాకుండా నటుడు నరైన్‌తో 'అంజాతే 2' సినిమా చేయాలని నిర్ణయించుకున్నానని, ఆ తర్వాత 'ఇచ్చై' అనే పేరుతో మరో కథ సిద్ధంగా ఉందని, ప్రస్తుతం దాన్ని మరింత మెరుగుపరిచే పనిలో ఉన్నానని చెప్పారు. ఇవే కాకుండా మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కోసం కూడా త్వరలో ఒక కథ రాయబోతున్నట్లు మిస్కిన్ తెలిపారు. మొత్తంగా తన దగ్గర ప్రస్తుతం 26 కథలు సిద్ధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. తన డ్రీమ్ ప్రాజెక్ట్స్ గురించి మాట్లాడుతూ.. ఒకప్పుడు తాను లోకనాయకుడు కమల్ హాసన్ కోసం ఒక కథ రాశానని, అప్పట్లో అదే తన కలల ప్రాజెక్ట్ అని భావించానని గుర్తుచేసుకున్నారు. కానీ కమల్ గారితో కొన్ని కారణాల వల్ల మనస్పర్థలు, సమస్యలు తలెత్తడంతో ఆ ప్రాజెక్ట్‌ను పూర్తిగా పక్కన పెట్టేసినట్లు తెలిపారు. అప్పుడే తనకు ఒక విషయం అర్థమైందని, బహుశా అది కేవలం తన ఊహలో మాత్రమే డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ఉండి ఉంటుందని అనుకున్నానని చెప్పారు.

ఇది నాకు అత్యంత అవమానకరమైన విషయం



జాన్వీ కపూర్ ఎట్టకేలకు ఏఐ దుర్వినియోగంపై స్పందిస్తూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సంచలన పోస్ట్ పెట్టారు. ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జంటగా నటించిన 'దేవర' చిత్రంలోని సూపర్ హిట్ సాంగ్ 'చుట్టమల్లె' పాటకు సంబంధించి ఒక ఏఐ మార్ఫింగ్ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేయడం తీవ్ర కలకలం రేపింది. ఇక ఈ విషయంపై ఎన్టీఆర్‌తో పాటు సినీ సెలబ్రిటీలంతా సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు.

దలాల్ స్ట్రీట్‌కు యూఎస్ టారిఫ్‌ల దడ



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా నాలుగో రోజూ భారీ నష్టాలను చవి చూశాయి. భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారనే రిపోర్టులు దలాల్ స్ట్రీట్‌ను దారుణంగా పడిపోయేలా చేశాయి. మరోవైపు వెనిజులాపై యూఎస్ ఉగ్రదాడి మరిన్ని భౌగోళిక ఆందోళనలకు దారి తీయొచ్చనే మదుపర్ల అంచనాలు ముంచాయి. దీనికితోడు విదేశీ మదుపర్ల అమ్మకాలు మరింత ఒత్తిడిని పెంచాయి. ఈ పరిణామాల మధ్య ఇటీవల ఎప్పుడూ లేని విధంగా గురువారం భారత మార్కెట్లు కుప్పకూలాయి. ఒక్క వూటలో మదుపర్ల నంవద రూ.8 లక్షల కోట్లు పైగా హరించుకుపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 84,778 నష్టాల్లో ప్రారంభం కాగా.. ఏ దశలోనూ కోలుకోకపోగా రోజంతా అమ్మకాల ఒత్తిడిని చవి చూసింది. ఇంట్రాడేలో 84,110 కనిష్టానికి పడిపోయింది. తుదకు 780.18 పాయింట్లు లేదా 0.92 శాతం పతనమై 84,180.96కు దిగజారింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 263.9 పాయింట్లు లేదా 1.01 శాతం నష్టంతో 25,876.85కు పరిమితమయ్యింది.2025 డిసెంబర్ 8 తర్వాత మార్కెట్లు అత్యధికంగా పడిపోవడం ఇదే తొలిసారి. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ మొత్తంగా 1600 పాయింట్లు, నిఫ్టీ 470 పాయింట్ల చొప్పున క్షీణించాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 1.96 శాతం, స్మాల్ క్యాప్ 1.99 శాతం చొప్పున పతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. లోహ సూచీ అత్యధికంగా 3 శాతం కోల్పోగా.. ఆయిల్ అండ్ గ్యాస్ 2.8 శాతం, పీఎస్‌యూ బ్యాంకింగ్ 2 శాతం, ఐటీ 1.9 శాతం చొప్పున కుదేలాయ్యాయి. ఒక్క సెషన్‌లోనే మదుపర్ల సంపద రూ.8.1 లక్షల కోట్లు తుడుచుకు పెట్టుకుపోవడంతో. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.480 లక్షల కోట్ల నుంచి రూ.472 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నేల చూపులు చూశాయి. హిందాల్కో ఇండస్ట్రీస్ 3.78 శాతం, జియో ఫైనాన్సీయల్ 3.57 శాతం, ఓఎన్‌జీసీ 3.29 శాతం చొప్పున అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బీఎస్ఈలో 4,367 స్టాక్స్ ట్రేడింగ్ కాగా.. 1,039 సూచీలు రాణించగా.. 3,158 స్టాక్స్ పతనమయ్యాయి. మరో 170 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి.ప్రతికూలాంశాలు..రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై
500 శాతం వరకు అదనపు సుంకాలు విధించడానికి వీలుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'శాంక్షనింగ్ ఆఫ్ రష్యా యాక్ట్ 2025' అనే బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇది భారత ఎగుమతిదారులు, ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన కలిగించింది. వెనిజులా అధ్యక్షుడు మదురోను అమెరికా దుర్మార్గంగా అరెస్ట్ చేయడం అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను పెంచింది. ఈ వ్యవహారంపై వెనిజులాకు రష్యా, చైనా సహా పలు లాటిన్ అమెరికా దేశాలు మద్దతును ఇవ్వడంతో పరిస్థితులు మరింత తీవ్రతరం కావొచ్చనే ఆందోళనలు ఇన్వెస్టర్లలో పెరిగా యి.దేశీయంగా దిగ్గజ సూచీలు రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లు ఈ వారంలో 4 శాతం వరకు నష్టపోయా యి. ఇండెక్స్‌లో వీటి వాటా ఎక్కువ కావడంతో, ఈ షేర్ల పతనం మొత్తం మార్కెట్‌లను ఒత్తిడికి గురి చేశాయి.

బ్యాంకు నుండి లోన్ తీసుకోవాలంటే శాలరీ మాత్రమే కాదు, ఇవీ ముఖ్యమే!



బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుండి చాలా మంది వివిధ అవసరాల కోసం బ్యాంకు నుండి లోన్స్ తీసుకుంటారు. వర్సనల్ లోన్,హోమ్ లోన్, గోల్డ్ లోన్ ఇలా పలు రకాల రుణాలను తీసుకుంటారు. రుణదాతలు కొన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని లోన్స్ జారీచేస్తాయి. బ్యాంకులు రుణాలు జారీ చేసేందుకు కేవలం శాలరీని మాత్రమే కాకుండా కొన్ని ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుంటాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు రుణాలు జారీచేసేందుకు ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటాయనే విషయాలు తెలుసుకుందాం!
బ్యాంకులు స్థిరమైన ఉద్యోగం ఉండే వారికి సాధారణంగా రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతారు. అయితే ఉద్యోగం, శాలరీ మాత్రమే కాకుండా మరికొన్ని ఇతర అంశాలను రుణదాతలు పరిగణలోకి తీసుకుంటారు.
సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ
బ్యాంకులు లోన్ అప్రూవ్ చేయడంలో సిబిల్ స్కోర్ ఎంతో ప్రభావం చూపుతుంది. సాధారణంగా 750కి పైగా సిబిల్ స్కోర్ ఉంటే బ్యాంకులు సులభంగా లోన్స్ జారీచేస్తాయి. లేట్ పేమెంట్స్ ఒకే సమయంలో ఎక్కువ లోన్స్?కు అప్లై చేయడం వలన రుణదాతలు లోన్స్ ఇచ్చేందుకు ఆసక్తి చూపవు. మీ క్రెడిట్ హిస్టరీలో లోన్స్, క్రెడిట్ కార్డులు, పేమెంట్స్ వంటి ఎన్నో అంశాలు ఉంటాయి.
రుణదాతలు మీరు లోన్స్?కు అప్లై చేసిన సమయంలో డెబ్ట్-టు-ఇన్?కమ్ రేషియోను బ్యాంకులు చెక్ చేస్తాయి. మీ ఆదాయంలో 40 నుండి 50 శాతాన్ని అప్పులు చెల్లిస్తున్నందుకు వినియోగిస్తుంటే, బ్యాంకులు మీకు కొత్తగా అప్పులు ఇచ్చే అవకాశం లేదు. పాత లోన్స్ తీర్చడం వలన కొత్తగా లోన్ పొందే అవకాశం పెరుగుతుంది.
రుణగ్రహీత వయస్సు, రీపేమెంట్ కెపాసిటీ
బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు వంటి రుణదాతలు సాధారణంగా తక్కువ వయస్సు ఉన్నవారికే లోన్స్ ఇచ్చేందుకు ఆసక్తి చూపుతాయి. సాధారణంగా 21 నుండి 60 ఏళ్ల లోపు వారికి లోన్స్ ఇస్తారు. వయస్సు ఆధారంగా రుణగ్రహీత రీపేమెంట్ కెపాసిటీని అంచనా వేస్తారు. పర్సనల్ లోన్ అప్రూవల్ అనేది ఆదాయం, క్రెడిట్ స్కోర్, స్థిరమైన ఉద్యోగం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.
లోన్ పొందాలంటే కనీస ఆదాయం ఎంత ఉండాలి? బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల నుండి సులభంగా లోన్ అప్రూవల్ పొందాలంటే నెలకు రూ.15,000 నుండి రూ.25,000 వేతనం ఉండాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. అయితే రుణగ్రహీత నివసించే ప్రాంతం గ్రామీణ ప్రాంతం / పట్టణ ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. దీనితో పాటు స్వయం ఉపాధి పొందే వ్యక్తులకు స్థిరమైన ఆదాయం ఉండదు కాబట్టి ఇతర ఆదాయ మార్గాలకు సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సందర్భాల్లో రుణదాతలు లోన్స్ జారీచేసేందుకు ఆదాయం మాత్రమే కాకుండా, రుణగ్రహీత నివసించే ప్రదేశాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటారు. రుణాలు పొందాలనుకునే వ్యక్తికి ఉద్యోగం, శాలరీ స్లిప్స్ వంటివి లేకపోతే సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ ఇతర ఆదాయా మార్గాలను పరిగణలోకి తీసుకుంటారు. ఉద్యోగం లేదా శాలరీ స్లిప్స్ లేనివారికి లోన్స్ జారీచేసేందుకు రుణదాతలు సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటాయి.

తిరిగి పుంజుకుంటున్న రూపాయి..

ఒక్కరోజే 97 పైసలు జంప్




గత కొద్ది రోజులుగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఒత్తిడిని ఎదుర్కొన్న భారత రూపాయి, ఎట్టకేలకు తిరిగి పుంజుకుంది. అమెరికన్ డాలర్ విలువ స్వల్పంగా బలహీనపడటం, దేశీయ మార్కెట్లలోకి పెట్టుబడులు తిరిగి రావడంతో రూపాయి మారకం విలువ ఒక్క రోజే 97 పైసలు బలపడింది. దీనితో ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89.27 వద్ద కొనసాగుతోంది. ఈ రికవరీ ఎగుమతిదారులు, దిగుమతిదారులకు కొంత ఉపశమనాన్ని కలిగిస్తోంది. అమెరికా ఆర్థిక విధానాల్లో మార్పులు. గ్లోబల్ మార్కెట్ పరిస్థితులు భారత్‌కు అనుకూలంగా మారడమే రూపాయి బలోపేతానికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. గత కొద్ది నెలలుగా రూపాయి విలువ చారిత్రాత్మక కనిష్ట స్థాయిలకు పడిపోయి ఆందోళన కలిగించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఈ డిసెంబర్ నెలలోనే రూపాయి విలువ తొలిసారిగా రూ. 91 మార్కును దాటి 91.14 వద్ద ఆల్‌టైమ్‌లో రికార్డును తాకింది. అమెరికా విధించిన 50 శాతం దిగుమతి సుంకాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, విదేశీ పెట్టుబడిదారుల ఉపసం హరణ రూపాయిని పాతాళానికి నెట్టాయి. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమయానుకూలంగా జోక్యం చేసుకుని డాలర్లను విక్రయించడం, తాజాగా డాలర్ ఇండెక్స్ తగ్గడంతో రూపాయి మళ్ళీ 90 మార్కు దిగువకు చేరి బలమైన స్థితిలోకి రావడం విశేషం.

2026లో 12 కోట్ల మంది ప్రయాణిస్తారు

త్వరలో కార్యకలాపాలు ప్రారంభించనున్న నవీ ముంబయి విమానాశ్రయం సహా తమ ఎనిమిది విమానాశ్రయాల్లో వచ్చే ఏడాది 12 కోట్ల మంది ప్రయాణిస్తారని అదానీ ఎయిర్‌పోర్ట్స్ అంచనా వేస్తోంది. నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ డిసెంబరు 25న ప్రారంభం కానున్న నేపథ్యంలో అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్(ఏఏహెచ్ఎల్) డైరెక్టర్ జీత్ అదానీ పీటీఐతో మాట్లాడారు. విదేశాల్లో ఆస్తుల కొనుగోళ్లను పరిశీలించాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా అన్నారు. దేశీయ మార్కెట్‌పైనే ప్రస్తుతం దృష్టి సారించినట్లు వివరించారు. 'గతేడాది 8-9 కోట్ల మంది ప్రయాణికులు ఏడు విమానాశ్రయాల నుంచి తమ గమ్యస్థానాలకు చేర్చాయి. ఈ ఏడాది 10 కోట్లకు చేరొచ్చు. వచ్చే ఏడాది నవీ ముంబయి విమానాశ్రయం వల్ల ఈ సంఖ్య 12 కోట్లకు చేరుతుంద'ని చెప్పుకొచ్చాయి. ప్రస్తుతం ఏఏహెచ్ఎల్ చేతిలో ముంబయి, అహ్మదాబాద్, తిరువనంతపురం, జైపుర్, లఖ్‌నవూ, గువాహటి, మంగళూరు విమానాశ్రయాలున్నాయి. ఈ ఏడాది అక్టోబరులో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఈ నెల 25న వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించనుంది.

ఏడాదికి ఒకేసారి.. టోల్ ఛార్జీ రూ.15 మాత్రమే



జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రైవేట్ వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం వార్షిక పాస్‌లు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. చాలా తక్కువ ధరకే ఎక్కువ సార్లు టోల్ గేట్లను దాటేందుకు అవకాశం కల్పిస్తోంది.వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్‌లకు భారీ స్పందన లభించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా వెల్లడించారు. వాహనదారులు పెద్ద సంఖ్యలో వార్షిక ఫాస్ట్ ట్యాగ్‌లను ఉపయోగించుకుంటున్నట్లు చెప్పారు. టోల్ గేట్ల వద్ద అధిక ఛార్జీలను తగ్గించుకునేందుకు వార్షిక ఫాస్ట్ ట్యాగ్‌లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ ఏడాది ఆగస్టు నెలలోనే కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాసులను కేంద్రం అందుబాటులోకి తీసుకొచ్చింది.
ఈ నాలుగు నెలల కాలంలోనే 40 లక్షల వార్షిక ఫాస్టా ట్యాగ్ పాస్‌లు జారీ చేసినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కర తెలిపారు. 2026 నాటికల్లా దేశ వ్యాప్తంగా ఆటో మేటిక్ టోల్ కలెక్షన్ పద్ధతి అమలు కానున్నట్లు తెలిపారు. టోల్ ఛార్జీ కేవలం రూ. 15 పడుతోందని, చాలా తక్కువ ధరకే ప్రైవేట్ వాహనదారులు టోల్ గేట్లను దాటేందుకు అవకాశం లభిస్తుందన్నారు. వార్షిక టోల్ పాస్ కింద ఒకేసారి రూ. 3000 చెల్లిస్తే సరిపోతుంది. ఏడాది మొత్తం ఉపయోగించుకోవచ్చు.

Published & Owned by Mamidi Somaiah, H.No.3-12-92/271 to 276/506, Rock Town Colony, LB Nagar, Hyd, Rangareddy, Telangana 500068. Printed at Ellora Printers, LN Nagar, Industrial Estate, Uppal, Rangareddy, Telangana. Editor Mamidi Somaiah. Ph No. 9100933723. RNI No. TEL TEL : 2012/48343